నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
RNI - TELTEL/2023/87644
సంచిక 39 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | ఆగస్టు 07, 2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00

### నీలగిరి నిత్యపద్యం


వలనుబోలియుండు నులకమంచము నాడు
పల్లెటూళ్ళయందు వాడుకొనిరి
వెన్ను నొప్పిరాదు, వేసవికాలమున్
ఆరుబయట వేయ హాయినుండు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

విలేకరులు కావలెను

నీలగిరి ఎక్స్‌ప్రెస్ దినపత్రిక మరియు చైతన్యగళం ఛానెల్ లో పనిచేయుటకు మండల విలేఖర్లు, నియోజకవర్గ,జిల్లా ఇంచార్జీలు, క్రైమ్ రిపోర్టర్లు కావలెను.

పూర్తి వివరాలకు
తెలంగాణ - 9705770909,
ఆంధ్రప్రదేశ్ -9491163914
లను సంప్రదించగలరు.



## 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

**అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యం**
**పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,ఆగస్టు 6 :** తెలంగాణలో నూతన పీడీఎస్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం తుది ముహూర్తం ఖరారు చేసింది. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ

మిగతా2లో...

# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

- నైనీ గనుల నుంచి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గురాక
- రజైపూర్ వద్ద రైలుకు స్వాగతం పలికిన అధికారులు
- బొగ్గు రాకపై డిప్యూటి సిఎం భట్టి ఆనందం



**మంచిర్యాల,ఆగస్టు 6:** సింగరేణి చరిత్రలో మరో మైలురాయి చేరింది. ఒడిశాలోని సింగరేణి నైనీ గని నుంచి తొలి బొగ్గు రైల్వే వ్యాగన్ తెలంగాణకు చేరింది. మంచిర్యాల జిల్లా జైపుర్ సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రానికి బొగ్గు రైలు చేరుకుంది. సింగరేణి అధికారులు రైలుకు ఘన స్వాగతం పలికారు. 59 వ్యాగన్ల ద్వారా 4 వేల టన్నుల జీ-10 గ్రేడ్ బొగ్గు వచ్చింది. ఈసందర్భంగా సింగరేణి యాజమాన్యం, కార్మికులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మిగతా2లో...



## సచివాలయం ప్రాంగణంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**

**హైదరాబాద్,ఆగస్టు 6 :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

మిగతా2లో...

## కృష్ణా నీటి వాటాలను తేల్చండి

**అమరావతి,ఆగస్టు 6 :** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ ఎంబీ) ఛైర్మన్‌కు ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. కృష్ణా జలాల అంశంపై చర్చించేం దుకు బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని రాష్ట్ర జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కోరారు. శ్రీశైలం, సాగర్‌లో అందుబాటులో ఉన్న నీటిలో ఏపీ,

మిగతా2లో...




**- బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని కోరిన ఎపి**

## అగ్ని-4 పరీక్ష విజయవంతం

**భువనేశ్వర్,ఆగస్టు 6 :** భారత్ మరో కీలక క్షిపణి పరీక్షను విజయవంతంగా పూర్తి చేసింది. అగ్ని-4 బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించింది. ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ పరీక్షా కేంద్రం నుంచి విజయవంతంగా ప్రయోగించినట్లు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం (ఆగస్టు 6) వెల్లడించింది ఈ ప్రయోగాన్ని స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ ఆధ్వర్యంలో

మిగతా2లో...



# విద్య వ్యాపార వస్తువుగా మారింది

- ఎల్‌కెజికే లక్షల్లో ఫీజులు దండుకుంటున్నారు
- నిరుద్యోగం, ఫీజుల దోపిడీ,ప్రభుత్వ వ్యవస్థల నిర్వీర్యంపై పోరు
- క్యా బోల్తీ పబ్లిక్ పేరిట...దేశ వ్యాప్త పర్యటనలు
- ప్రెజర్ గ్రూపుగా పనిచేసేందుకే నిర్ణయం
- కాక్రోచ్ జనతా పార్టీవ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే



**ముంబై,ఆగస్టు 6 :**కాక్రోచ్ జనతా పార్టీవ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే దేశవ్యాప్తంగా 'క్యా బోల్తీ పబ్లిక్' అంటే ప్రజలు ఏమంటున్నారు... పేరుతో కొత్త ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగం, విద్యా సంస్కరణలు, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రజల వద్దకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు. విద్యార్థి నిరసనలతో దేశం దృష్టి

మిగతా2లో...



## బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం

- రూ.23,731 కోట్ల 'గోబర్ధన్ పథకం
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,ఆగస్టు 6 :**ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం కేంద్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు ప్రధాని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్‌లో ప్రధాని మోదీ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బయోగ్యాస్ ఉత్పత్తిని ప్రోత్సహించాలని నిర్ణయించారు. రూ. 23,731 కోట్ల '

మిగతా2లో...

### తెలంగాణ కోసం కడవరకు తపించిన

# జయశంకర్ సార్

- కెసిఆర్ పట్టుదలపై నమ్మకంతో వెన్నంటి వచ్చారు
- జయంతి సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్



**హైదరాబాద్,ఆగస్టు 6 :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్‌కు మించి దక్షత, కమిట్‌మెంట్, తెలంగాణ సాధించాలనే మొండితనం ఉన్న నాయకుడిని ఒక్కరిని చూపించండి.. నేను మీ వెంబడి నడుస్తా అని అనేవారని, ఆయన మొహమాటం కూడా పడేది కాదని గుర్తు చేసుకున్నారు.దేవేందర్ గౌడ్ పార్టీ పెడితే వెళ్లి మీరు పోవొద్దు సార్ కేసీఆర్‌తో అసోసియేట్ అయి ఉన్నరని అంటే జయశంకర్ సార్ ఒక మాట చెప్పిండు.. ఎన్ని పార్టీలు వస్తే అంత మంచిది ఏం కాదు.. తెలంగాణ రాష్ట్రం రావాలే.. ఆ రాష్ట్రం వచ్చే క్రమంలో

మిగతా2లో...

# ి ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరం

## - గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి



**ఖమ్మం,ఆగస్టు 6 :**ల్లా ఏదులాపురం మున్సిపాలిటీ గుదిమళ్లలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పెన్షన్లు అందజేస్తామని ఆయన కీలక ప్రకటన చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం, అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి నెలకు నిర్ణీత ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ పథకం ద్వారా వృద్ధులు, విధవలు, నేత కార్మికులు, కల్లు గీత కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ బాధితులకు నెలకు రూ. 2,016 చొప్పున పింఛను అందజేస్తున్నారు. అలాగే దివ్యాంగులకు, తీవ్రమైన శారీరక రుగ్మతలు ఉన్నవారికి నెలకు రూ. 4,016 లభిస్తోంది. అంతేకాకుండా ÷ల్ల÷లేరియా బాధితులకు కూడా ప్రతి నెలా రూ. 2,016 ఆర్థిక సాయం అందుతోంది. సమగ్ర భూ సర్వే చేపట్టి 'భూ భారతి' ద్వారా లబ్దిదారులకు డిజిటల్ మ్యాప్‌తో సహా భూమి హక్కు పత్రాలు అందజేసే బాధ్యతను

మిగతా2లో...




## విద్యార్థులతో రాహుల్ సభకు ఆటంకం

**- అనుమతి రద్దుపై మండిపడ్డ రాహుల్**



## జయశంకర్ సార్‌కు సిఎం రేవంత్ నివాళి

**హైదరాబాద్,ఆగస్టు 6 :** ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సిద్ధాంతకర్తగా తెలంగాణ

మిగతా2లో...

# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

(మొదటి పేజీ తరువాయి)

శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి చరిత్రలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైందన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి బొగ్గు చేరుకుంది. ఈ పరిణామపం పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. గురువారం ఈ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు నైనీ బ్లాక్ నుంచి బొగ్గు లోడ్‌తో రైల్వే వ్యాగన్ వచ్చింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. రాష్ట్రంలో విద్యుత్ లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.దేశ అవసరాలకూ సింగరేణి బొగ్గు కీలకమని గుర్తు చేశారు. కొత్త కోల్ బ్లాకుల కోసం ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. సింగరేణిని కాపాడుకుంటామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. నైనీ గనుల నుంచి బొగ్గు రాకతో సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు ఆ కొరత తీరిందని వివరించారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి రైలు వ్యాగిన్ చేరుకోగానే.. ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. 9 బాక్స్ వ్యాగన్లలో మొత్తం 4,000 టన్నుల జీ–10 రకం బొగ్గు ఒడిశాలోని నైనీ గని నుంచి గురువారం ఉదయం జైపూర్‌కు చేరుకుంది. సింగరేణి కాలరీస్ నుంచి 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా రాష్ట్రం వెలుపల ఉన్న గని నుంచి బొగ్గు ఉత్పత్తిని సాధించి సొంత థర్మల్ ప్లాంట్‌కు రవాణా చేయడం ఇదే తొలిసారి. ఈ ప్రాజెక్టు విజయవంతం కావడం వెనుక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అలుపెరగని కృషి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. అనుమతుల సాధనలో ఎదురైన ఎన్నో అడ్డంకులను పటాపంచలు చేస్తూ ఈ విజయాన్ని సొంతం చేసుకున్నారని పేర్కొంది. అనుమతుల కోసం భట్టి విక్రమార్క స్వయంగా రెండుసార్లు ఒడిశా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. 2024 జులైలో ఒడిశా ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి, ఆటంకాలన్నీ తొలగించారని సర్కార్ స్పష్టం చేసింది. అనంతరం 2025 ఏప్రిల్ 16న నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తిని వర్చువల్ విధానంలో డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఆ శ్రమ ఫలితంగా నైనీ గని నుంచి బయలుదేరిన తొలి రైలు 1,131 కిలోమీటర్లు ప్రయాణించి తెలంగాణ గడ్డపైకి చేరుకుంది. 59 బాక్స్ వ్యాగన్ల ద్వారా ఏకంగా 4 వేల టన్నుల అత్యుత్తమ జీ–10 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు సింగరేణి థర్మల్ కేంద్రానికి చేరింది. కేంద్ర బొగ్గు శాఖ 2015 ఆగస్టు 13న సింగరేణికి కేటాయించిన ఈ నైనీ గని, మొత్తం 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ గని జీవితకాలం 36 సంవత్సరాలు కాగా, ఏడాదికి కోటి టన్నుల (10 మిలియన్ టన్నులు) ఉత్పత్తి సామర్థ్యంతో నడవనుంది. నైనీ నుంచి నాణ్యమైన బొగ్గు రాకతో తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిలో ఇకపై ఎలాంటి ఆటంకాలు ఉండవని, భవిష్యత్తు తరాలకు నిరంతర ఉచిత, నాణ్యమైన విద్యుత్ అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని స్పష్టమవుతోంది. సింగరేణి కీర్తి కిరీటంలో ఈ నైనీ బొగ్గు గని మరో వజ్రంగా నిలిచిపోనుంది.

# తెలంగాణ కోసం కడవరకు తపించిన జయశంకర్ సార్

(మొదటి పేజీ తరువాయి)

నేను వాళ్లకు తెలంగాణ కోసం స్పర్థ లేకుండా, సమాంతరంగా పనిచేయండి.. ఒకరికి ఒకరు కలహించుకోకండి.. ఎవరు చేసిన అల్టిమేట్‌గా మీరందరూ కోరుతున్నది తెలంగాణెళి కదా..చెప్పి వస్తనన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఎన్ని కొత్త పార్టీలు పుట్టినా, వారికి తాత్కాలిక భావసారూప్యత లేకపోయినా, లక్ష్యసారూప్యత ఉండాలని బలంగా వాదించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో మళ్లీ నీళ్లకు అన్యాయం చేసే ప్రయత్నం జరుగుతుందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణకు సంబంధించిన 7 ప్రాజెక్టులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ప్రభుత్వం అడుగుతుంది. ఢిల్లీ పార్టీ చేతుల్లో జుట్టు ఉంటే వాళ్లు ఆడించినట్లే ఆడాలి. అదే తెలంగాణ కోసం పుట్టిన పార్టీ అధికారంలో ఉంటే ఆ పరిస్థితి ఉంటుందా..? అని కేటీఆర్ అడిగారు. లోక్‌సభలో తెలంగాణ విభజనను పాకిస్తాన్‌తో పోలిస్తే ఒక్క బీజేపీ, కాంగ్రెస్ ఎంపీ అయినా మాట్లాడిండా..? అదే మనవాడు ఉంటే గల్లా పట్టి అడిగేవాడని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 75వ సారి ఇవాళ ఆయన ఢిల్లీలో ఉన్నడు. ముఖ్యమంత్రి అయి 32 నెలలు కూడా కాలేదు.. రేపటితోనో, ఎల్లుండితోనో అవుతయి. కానీ 13 రోజులకోసారి ఢిల్లీ పోతడు.. 2,3 రోజులు అక్కడుంటడు. దేహి దేహీ అని ఈ రోజు అక్కడ యాచిస్తున్నడు. అందుకే జయశంకర్ సార్ ఢిల్లీకి సామంతులుగా ఉండొద్దు.. స్వతంత్రులుగా ఉండాలే అని కోరుకున్నరని అన్నారు. ఎన్నటికైనా స్వీయ రాజకీయ అస్థిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష. తెలంగాణ కోసం ఒక స్వీయ రాజకీయ అస్థిత్వ పతాక ఉండాలే. ఎన్నటికైనా తెలంగాణ కోసం ఎలాంటి రాజీ లేకుండా ఎవరితో కాంప్రమైజ్ కాకుండా గొంతు విప్పితే ఒక సింహం లాగా గర్జించే విధంగా కేసీఆర్ తీరుగా గొంతు ఉండాలే.. అందుకే కాంగ్రెస్‌లో కలవొద్దు అని గట్టిగా వాదించిన నాయకుడు, మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కేటీఆర్ అన్నారు.

# బస్తీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీ

**బీసీలను మభ్యపెడుతున్న కాంగ్రెస్, బీజేపీ**

**బీసీ బిల్లుకు చట్టబద్ధత వచ్చే వరకు**

**పల్లె నుంచి ఢిల్లీ దాకా పోరాటం:**

**టీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల కవిత**

**దిల్‌సుఖ్‌నగర్,ఆగస్టు 6 :** సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హైదరాబాద్ బస్తీల్లో కుస్తీ.. ఢిల్లీ గల్లీల్లో దోస్తీ చేస్తున్నారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో గురువారం టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) ఆధ్వర్యంలో 'సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ.. బీసీ రిజర్వేషన్లపై క్రెడిట్ కొడదామనుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ద్వారా పార్లమెంట్‌లో చట్టం చేయించొచ్చని, అలా చేయకుండా బీసీలను మభ్యపెడుతున్నారని అన్నారు.

తెలంగాణలో బీసీల జనాభా 60 శాతానికి పైగా ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికే పరిమితం చేయడం ఎందుకని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించకుండా అన్ని పార్టీల అగ్రవర్ణ నాయకులు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఉన్నట్టే బీసీలకు కూడా రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లు చట్టబద్ధత వచ్చే వరకు తెలంగాణ రక్షణ సేన పల్లె నుంచి పట్టణం దాకా, హైదరాబాద్ గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరుబాట పడుతుందని స్పష్టం చేశారు.సామాజిక తెలంగాణ కోసం రాజకీయాలకతీతంగా బీసీలకు బేషరతుగా అందరూ మద్దతు తెలపాలన్నారు. సామాజిక ఉద్యమాలకు నాంది పలికిన సాహుల్ మహారాజు, సిద్ధార్థుడు, మహాత్మ జ్యోతిబా పూలే, అంబేద్కర్ తదితరుల ఆశయాల సాధన కోసం టీఆర్ఎస్ రాజీలేని పోరాటం చేస్తుందని చెప్పారు. అగ్ర కులాలే కాదు అణగారిన తరగతుల్లోనూ అధిక సంపన్నులు ఉన్నారని, అయితే అటువంటి వారితో ఆయా తరగతులకు కూడా న్యాయం జరగడం లేదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో కొంతమంది సంపన్ను లున్నా 90 శాతం మంది పేదరికం అనుభవిస్తున్నారని తెలిపారు. మైనారిటీలు, క్రైస్తవులకు హక్కులు, సంక్షేమం కోసం పాలకులు కృషి చేయాలని డిమాండ్ చేశారు.

# విద్య వ్యాపార వస్తువుగా మారింది

(మొదటి పేజీ తరువాయి)

ఆకర్షించిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కీలక ప్రకటన చేసింది. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు 'క్యా బోల్తీ పబ్లిక్' పేరిట జాతీయస్థాయి ప్రచారం నిర్వహిస్తామని వెల్లడించింది. ప్రజల ఆందోళనలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవడం, అభిప్రాయాలను తీసుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని స్పష్టం చేసింది. సెప్టెంబర్ నుంచి దేశవ్యాప్తంగా పర్యటించి ప్రతి ఒక్కరితోనూ మమేకమవుతామని తెలిపారు. సీజేపీ ఒక రాజకీయ పార్టీగా మారకుండా ఒక ఒత్తిడి బృందంగానే కొనసాగుతుందని దీప్కే ప్రకటించారు. మహారాష్ట్రలో నిర్వహించిన పార్టీ ప్రధాన బృంద సమావేశం అనంతరం దీప్కే ఈ ప్రకటన చేశారు. ప్రస్తుతం ఎన్నికల్లో పోటీ చేయాలనే ఉద్దేశం లేదని, ప్రజల తరఫున ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చే ప్రెషర్ గ్రూప్‌గా పనిచేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. దేశ యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య, ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజులు, ప్రభుత్వ పాఠశాలల నాణ్యత, ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల్లో తగ్గుతున్న విశ్వాసం వంటి అంశాలపై ఉద్యమాన్ని మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రచారంలో విద్యార్థులు, యువత, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ రోజు మన దేశంలో సంస్థాగత జవాబుదారీతనం ప్రమాదకర స్థితిలో ఉంది. ఇది మన ప్రజాస్వామ్యానికి ఒక ప్రమాదకర సంకేతం. గతంలో ఓటర్లు ప్రభుత్వాన్ని ఎన్నుకునేవారు. ఈ రోజు ఎవరు ఓటు వేయాలో ప్రభుత్వమే నిర్ణయిస్తోంది. ప్రజాస్వామ్యం ఇలా పనిచేయదు. మనం ఎన్నికల సంఘం జవాబుదారీతనాన్ని సరిదిద్దాలి. మనం ఇది చేసేంత వరకు దేశంలో ఎన్నికల అవకతవకలు కొనసాగుతాయి' అని దీప్కే పేర్కొన్నారు. నిరుద్యోగం దేశంలో ఒక ప్రధాన సమస్య అని, దీనిని దేశవ్యాప్త సమస్యగా పరిగణిస్తామని దీప్కే తెలిపారు. భారతీయ కుటుంబాలకు నాణ్యమైన విద్య రోజురోజుకూ భారంగా మారుతోందని, అందుకే ఆ అంశంపైనే తొలుత తాము దృష్టిసారిస్తామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తెలిపారు. సెప్టెంబర్ నుంచి ప్రజల్లోకి వెళ్తామని మీడియా వేదికగా తెలియజేశారు. ఒకటో తరగతికే ఫీజులు రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షల వరకు చెల్లించాల్సి వస్తోంది. కొన్ని పాఠశాలల్లో ఇంకా ఎక్కువే ఫీజులు ఉంటున్నాయి. మధ్యతరగతి కుటుంబాలు ఆ మొత్తాన్ని ఎలా భరిస్తాయి. ఈ ఖర్చుల వల్ల ప్రజలు అప్పులు చేయాల్సిన పరిస్థితి వస్తోంది.

రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ చెప్పిన ప్రకారం.. విద్య ప్రాథమిక హక్కు. గత కొన్నేళ్లుగా అది ఒక వ్యాపారంగా మారిపోయిందని దీప్కే ఆందోళన వ్యక్తంచేశారు. తమ ప్రచారంలో పాల్గొనాలనుకునేవారు అధికారిక క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయాలని సూచించారు. ఆ క్యూఆర్ కోడ్‌లను మీడియా సమావేశంలో ప్రదర్శించారు. సభ్యత్వం పూర్తిగా ఉచితమని చెప్పారు. మోసపూరిత చెల్లింపు అభ్యర్థనల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవస్థలు ప్రజలకు జవాబుదారీగా ఉండేలా... ఒత్తిడి తెచ్చే సంస్థగా సీజేపీ పనిచేస్తుందని అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. రాజకీయ పార్టీల పరిస్థితి దారుణంగా ఉంది. ప్రజలు ఉదయం ఒక పార్టీకి ఓటేస్తే సాయంత్రంకల్లా మరో పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ఆయన అన్నారు.

# విద్యార్థులతో రాహుల్ సభకు ఆటంకం

**– అనుమతి రద్దుపై మండిపడ్డ రాహుల్**

**న్యూఢిల్లీ,ఆగస్టు 6 :** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో విద్యార్థులతో రాహుల్ గాంధీ నిర్వహించాల్సిన సమావేశానికి అనుమతి రద్దు కావడం వివాదంగా మారింది. ఆగస్టు 8న జరగాల్సిన 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమానికి రెండు రోజుల ముందే వేదిక అనుమతిని రద్దు చేశారు.

ఈ కార్యక్రమం జరగాల్సిన కేపీ గ్రౌండ్ యజమాని అయిన కాయస్థ పాఠశాల ట్రస్ట్.. అలహాబాద్ హైకోర్టు ఆదేశాలను కారణంగా చూపిస్తూ అనుమతిని వెనక్కి తీసుకుంది.

'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమానికి అనుమతి రద్దు చేయడంపై రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తనను అడ్డుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అయితే, తనను ఎవరూ ఆపలేరని, విద్యార్థుల సమస్యలపై తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అలహాబాద్ విశ్వవిద్యాలయంలో ఫీజుల పెంపు, సీట్ల తగ్గింపుకు వ్యతిరేకంగా విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం పోరాడుతున్నారని రాహుల్ తెలిపారు. వారి సమస్యలను వినకుండా వారిపై కేసులు పెడుతు న్నారని ఆరోపించారు.

యువత గొంతును అణచివేయడమే ప్రభుత్వ విధానమని, ప్రశ్నిస్తే లాఠీ దెబ్బలు, నిరసన చేస్తే కేసులు, మాట్లాడితే కఠిన చర్యలు తీసుకుంటున్నారని రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడానికి తాను ప్రయాగ్‌రాజ్‌కు రావాలని నిర్ణయిం చుకున్నప్పటి నుంచి తన కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. విద్యార్థుల గొంతుకు ప్రభుత్వం భయపడుతోందని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా విద్యార్థులకు అండగా ఉంటానని రాహుల్ స్పష్టం చేశారు.

# కృష్ణా నీటి వాటాలను తేల్చండి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ వాటాలు ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరముందని ఏపీ ప్రభుత్వం అభిప్రాయపడింది. రెండు రాష్ట్రాలకు నీటి కేటాయింపులపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరింది. నీటి వాటాల సింగిల్ పాయింట్ అజెండాతో సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. బోర్డు లేదా త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది.

# అగ్ని–4 పరీక్ష విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. పరీక్ష సందర్భంగా క్షిపణికి సంబంధించిన అన్ని ఆపరేషనల్, సాంకేతిక ప్రమాణాలను విజయవంతంగా అందుకున్నట్టు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. అగ్ని శ్రేణి క్షిపణులు భారత వ్యూహాత్మక రక్షణ సామర్థ్యంలో కీలకమైనవి. అగ్ని–4 సుమారు 4,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను చేరుకోగల సామర్థ్యం కలిగిన బాలిస్టిక్ క్షిపణి.

# బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

గోబర్ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2026–27 నుంచి 2035–36 వరకు కేంద్రం అమలు చేయనుంది. వ్యవసాయ అవశేషాలు, పశువుల పేడ, సేంద్రీయ వ్యర్థాలతో కంప్రెస్డ్ బయోగ్యాస్ (అఃఉ) ఉత్పత్తి చేయనుంది. దేశీయ అఃఉ ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే లక్ష్యమని కేంద్ర మంత్రులు తెలిపారు. దిగుమతి సహజవాయువుపై ఆధారాన్ని తగ్గించి ఇంధన భద్రతకు బలం చేకూర్చనుందని వెల్లడించారు. రైతులు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు, సహకార సంఘాలకు కొత్త ఆదాయ అవకాశాలు వస్తాయని మంత్రులు పేర్కొన్నారు. అస్సాంలో నాలుగు లేన్ల నేషనల్ హైవేకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రూ.8,970 కోట్లతో అస్సాంలో నేషనల్ హైవే నిర్మించాలని మంత్రులు ఆమోదించారు.

# జయశంకర్ సార్‌కు సిఎం రేవంత్ నివాళి

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహనీయుడని ఆయన కొనియాడారు.ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులను అర్హులకు అందించనున్నారు. సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి స్వయంగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా, అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ ప్రక్రియ మొదలవుతుంది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ పంపిణీ కార్యక్రమాలు సాగుతాయి. కార్యక్రమం సజావుగా సాగేందుకు ప్రతి నియోజకవర్గంలో పంపిణీ పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం ఆర్డీవోలకు అప్పగించింది. స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ వేడుకలు జరగనున్నాయి. కార్డుల సేకరణకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేదికల వద్ద మౌలిక వసతులు, తాగునీరు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పంపిణీ పూర్తయిన వెంటనే సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు.

# సచివాలయం ప్రాంగణంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)


శ్రీ సంజయ్ జాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సచివాలయ ఆవరణలోని శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన పూజల్లో ప్రధాన కార్యదర్శి పాల్గొని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా బోనాలను సమర్పించగా, పోతరాజుల విన్యాసాలు, డప్పుల వాయిద్యాలు, వివిధ వేషధారణలతో కళాకారుల ప్రదర్శనలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, అధికారులు ఉత్సవాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సుభిక్షం, శాంతి, అభివృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వమే తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. అనర్హుల వద్ద ఉన్న పాస్ పుస్తకాలను రద్దు చేస్తామని, అర్హులైన పేదలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వమని స్పష్టం చేశారు. అలాగే రెండు మూడు రోజుల్లోనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పక్రియను ప్రారంభిస్తామని పేర్కొన్నాడు. అంతే కాకుండా.. రాబోయే మొదటి పంటకే సాగునీరు అందిస్తామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం పేదల భరోసా కోసం నిరంతరం శ్రమిస్తుందని ప్రజలు ఎవరూ అధైర్యపడకూడదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు.

# కొత్త తెల్ల రేషన్ కార్డులకు ముహూర్తం ఖరారు



**హైదరాబాద్,ఆగస్టు 6 :** తెలంగాణలో తెల్లరేషన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఖరారైంది. ఆగస్టు 15 నుంచి కొత్త తెల్ల రేషన్ కార్డుల పంపిణీ చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. అర్హులైన 1.05 కోట్ల మంది పేదలకు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వనున్నట్లు వివరించారు. ఆగస్టు 15న సంగారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రేషన్‌కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. అదే రోజున మొత్తం 119 నియోజకవర్గాల్లో ఒకేసారి రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని చెప్పారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
ఆగస్టు 07, 2026



## స్తంభానికి ఢీకొన్న ఆర్టీసీ బస్సు ట్రాఫిక్ కు అంతరాయం



**ఖానాపూర్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** ఖానాపూర్ పట్టణంలో గురువారం ప్రధాన రహదారిపై ఆర్టీసీ బస్సు విద్యుత్ స్తంభానికి ఢీకొనడంతో అరగంటసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.ప్రధాన రహదారిలో డివైడర్లు లేకపోవడం, రోడ్డు వెడల్పు చేయకపోవడం వల్ల ప్రతిరోజూ ఇలాంటి సమస్యలు పాదాచారులు, వాహనదారులు ఎదుర్కొంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని రహదారులను సరిచే యాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను నియమిస్తే రాకపోకలకు అంతరాయం లేకుండా ఉంటుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**ఖానాపూర్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి, మస్కాపూర్ పాఠశాలలు మరియు ఖానాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సత్తెనపల్లి ప్రాథమిక పాఠశాలలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధాన ఉపాధ్యాయుడు జాడ భీమలింగం మాట్లాడుతూ తెలంగాణ సాధనలో ఆయన కీలక పాత్ర పోషించారని, ప్రతి సంవత్సరం ఆయన జన్మదినాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు.మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు వెన్నం అంజయ్య విద్యార్థుల ప్రాజెక్టు పనుల కోసం తన సొంత ఖర్చుతో సామగ్రి అందించి ఉదారతను చాటుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు జాడి శ్రీనివాస్ ఆయన సేవలను అభినందించారు. అదే పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఖానాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ పాత్ర గణనీయమని, ఆయన ఆశయాలను నెరవేర్చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**ఖానాపూర్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** ఖానాపూర్ మండలం దిలావర్పూర్ గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ చింతల మల్లేష్ మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు మొదటి టీకా, శిశువు ఆరోగ్య అభివృద్ధికి అత్యంత ప్రాముఖ్యమని పేర్కొన్నారు. తల్లిపాలు ఇవ్వకపోవడం వల్ల పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని హెచ్చరించారు. ఏఎన్ఎం తల్లిపాల ప్రాముఖ్యత, పౌష్టికాహారం ఎలా ఇవ్వాలి, ఎంత పరిమాణంలో ఇవ్వాలి అనే విషయాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ చింతల మల్లేష్, ఉప సర్పంచ్ ఓరగంటి రాజేశ్వర్, అంగన్వాడీ కార్యకర్త సత్తవ్వ, ఆశా కార్యకర్త మీనుగు కమల, ఏఎన్ఎం కారోబార్ పోశెట్టి, తల్లులు పాల్గొన్నారు.

## సహారా డిపాజిటర్ల సమస్యలపై పెద్దపల్లి ఎంపీకి వినతిపత్రం అందజేత



**పెద్దపల్లి, ఆగస్టు 6 (ఢిల్లీ) (నీలగిరి ఎక్స్ప్రెస్):** సహారా ఇండియాలో పెట్టుబడులు పెట్టిన లక్షలాది మంది డిపాజిటర్లు తమ కష్టార్జిత సొమ్ము కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణను కలిసి సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు.డిపాజిటర్లు కుటుంబ అవసరాలు, వైద్యం, పిల్లల చదువులు, వివాహాలు వంటి అత్యవసర అవసరాల కోసం దాచుకున్న పొదుపులు తిరిగి అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం సిఆర్సిఎస్ పోర్టల్ ద్వారా రీఫండ్ ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ సాంకేతిక సమస్యలు, ధృవీకరణలో జాప్యం కారణంగా వేలాది మందికి డబ్బు అందడం ఆలస్యం అవుతోందని పేర్కొన్నారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సెబీ--సహారా రీఫండ్ ఖాతాలో ఉన్న నిధులను పారదర్శకంగా, వేగవంతంగా పంపిణీ చేయాలని, అవసరమైతే సుప్రీంకోర్టు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. పేద ప్రజల కష్టార్జిత సొమ్మును వారికి తిరిగి అందించాలనే న్యాయమైన డిమాండ్ మాత్రమే చేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ముప్పిడి రమేష్, మాటూరి శ్రీనివాస్, ఓదెల బాలకృష్ణ, ముప్పిడి కుమార్, డి.ఎస్.రావు తదితరులు పాల్గొన్నారు.

## దళిత సర్పంచ్‌పై దాడిని తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ నేతలు



**గంగాధర, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్ సర్పంచ్ భర్త ధీకొండ మధుపై జరిగిన దాడిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది.మండల ప్రజా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, దళిత సర్పంచ్ గెలిచిన రోజు నుండి బీఆర్ఎస్ నాయకులు రాజకీయ అసూయతో ప్రజలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. నారాయణపూర్ రిజర్వాయర్ పనులు కాంగ్రెస్ పాలనలో 90 శాతం పూర్తయ్యాయని, మిగతా పనులను ఇప్పుడు పూర్తి చేయడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ అడ్డుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అనేక సార్లు అసెంబ్లీలో నారాయణపూర్ సమస్యను ప్రస్తావించి, నిధులు మంజూరు చేయించి పనులు చేస్తుంటే, మంచి పేరు వస్తుందనే భయంతోనే బీఆర్ఎస్ నాయకులు దాడులకు తెగబడుతున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దాడి కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన సర్పంచ్ భర్త ఆత్మహత్యాయత్నం చేశారని, ఇకపై ఇలాంటి ఘటనలు జరిగితే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదని హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల, జిల్లా కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ జయంతి వేడుకలు



**కరీంనగర్, హుస్నాబాద్, సుల్తానాబాద్, పెద్దపల్లి, ఖానాపూర్ – – ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, జాతిపితగా భావించే ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలు జిల్లాలోని పలు కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా, కోహెడ మండల గ్రంథాలయం, కరీంనగర్ నగరపాలక సంస్థ, సుల్తానాబాద్ పట్టణం, పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం, ఖానాపూర్ బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు, ప్రజలు కలిసి జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన రచనలు, ఉద్యమంలో చేసిన కృషి, సమానత్వం కోసం చూపిన మార్గదర్శకం చిరస్మరణీయమని పేర్కొన్నారు. జయశంకర్ జీవిత విశేషాలను పాఠ్యాంశాల్లో చేర్చాలని, ప్రతి మండల కేంద్రంలో ఆయన విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, సంఘ ప్రతినిధులు పాల్గొని ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.జయశంకర్ జయంతి వేడుకలు జిల్లావ్యాప్తంగా ప్రజల భాగస్వామ్యంతో విశేషంగా జరిగి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రతిబింబించాయి.

## సిపిఐ ప్రచార యాత్ర ప్రారంభించిన చాడ వెంకటరెడ్డి

**కరీంనగర్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల కనుసన్నల్లో పరిపాలన కొనసాగిస్తోందని, పేదలకు సామాజిక న్యాయం లేకుండా ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నదని సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి విమర్శించారు.కరీంనగర్ నగరంలోని పద్మనగర్ వద్ద గురువారం ఆయన సిపిఐ జెండా ఊపి ప్రచార యాత్రను ప్రారంభించారు. ఈనెల 6 నుండి 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వెంకటరెడ్డి మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెరగడం ప్రజలకు భారమైందని, నిరుద్యోగం పెరిగిపోవడం యువత భవిష్యత్తును అనిశ్చితిలోకి నెడుతోందని అన్నారు. రైతులకు కనీస మద్దతు ధర చట్టబద్ధత కల్పించాలని, మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని, కార్మికుల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల్లో పెట్టుబడిదారుల ఆధిపత్యం పెరుగుతోందని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు బ్యాలెట్ పేపర్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. సెప్టెంబర్ 1న



ఢిల్లీలో బిజెపి పరిపాలనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, అందె స్వామి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై డీసీసీ అధ్యక్షుడి దిశానిర్దేశం




**కరీంనగర్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ ప్రతిపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు. కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిందని, ఆర్థిక సంక్షోభంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు సొంతింటి కలను నెరవేర్చుతోందని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి వేల సంఖ్యలో ఇండ్లు కేటాయించడంతో పాటు హైదరాబాద్‌లో లక్ష ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు.అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు రూ.500 బోనస్ వంటి హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. సోషల్ మీడియాలో జరుగుతున్న విష ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టాలని, నేతల మధ్య విభేదాలకు తావులేకుండా ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ఇకపై ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## భూముల రీసర్వేను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

### – కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లాలో భూముల రీసర్వే కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాముతో కలిసి రెవెన్యూ శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రీ-సర్వేయర్ కనీసం 45 ఎకరాల రీసర్వే పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని సూచించారు.భూ భారతి దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలని, సాదాబైనామా దరఖాస్తులపై క్షేత్రస్థాయి విచారణ అనంతరమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములను సాదాబైనామా కింద క్రమబద్ధీకరించరాదని స్పష్టం చేశారు. మీసేవ ద్వారా వచ్చే ధ్రువీకరణ పత్రాలను గడువులోగా



పరిష్కరించాలని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా చూడాలని సూచించారు. ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను ఆగస్టు 10 నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. మ్యుటేషన్లు, వారసత్వ మార్పిడులు, భూ రికార్డుల సవరణలు, అప్పీళ్ల పరిష్కారం వంటి సేవలను జాప్యం లేకుండా పూర్తి చేయాలని, ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో రెవెన్యూ అధికారులు, తహసీల్దార్లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**నందికొట్కూరు, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నందికొట్కూరు పట్టణంలో రూ.200 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు.గురువారం ఇంటింటి టిడిపి కార్యక్రమంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పైప్‌లైన్ పనులకు భూమి పూజ నిర్వహించి అభివృద్ధి పనుల కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలకే ప్రాధాన్యం ఇస్తూ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.పట్టణ అభివృద్ధి కోసం రూ.129 కోట్లతో అలగనూరు నుంచి తాగునీటి పైప్‌లైన్, రూ.22 కోట్లతో మురుగు నీటి కాలువలు, రూ.6 కోట్లతో రోడ్డు విస్తరణ, రూ.3.50 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. పట్టణంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, కార్యకర్తలు, మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.



## దళితులకు స్మశానవాటికలు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్

**నందికొట్కూరు, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దళితులకు స్మశానవాటికలు ఏర్పాటు చేయకపోతే తీవ్ర ఆందోళన చేస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. నాగేశ్వరరావు హెచ్చరించారు. గురువారం నందికొట్కూరు తాసిల్దార్ కార్యాలయం ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శవయాత్ర చేసి ధర్నా చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి దశాబ్దాలు గడిచినా అనేక గ్రామాల్లో దళితులకు స్మశానవాటికలు లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. నందికొట్కూరు మండలంలోని



అన్ని గ్రామాల్లో, మారుతి నగర్‌లో స్మశానవాటికలు ఏర్పాటు చేసి సీసీ రోడ్లు, నీటి, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు .అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, రెండు ఎకరాల భూమి పంపిణీ చేయాలని, కాలనీల్లో డ్రైనేజీ, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సంఘం, రైతు సంఘం, ఎమ్మార్పీఎస్ నాయ కులు, బుడగ జంగం ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల కోసంపాలన : నిమ్మలగంటి కృష్ణమూర్తి ఉప సర్పంచ్

**కురవి ఆగస్ట్ 6 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):** నల్లెల్ల ట్రాక్టర్ డ్రైవర్ కాంపల్లి దర్గయ్యకు ఆరోగ్యం బాగా లేనందున ట్రాక్టర్ ఆగకుండా గ్రామంలో చెత్త తొలగించేందుకు ట్రాక్టర్ నడిపిన నిమ్మలగంటి కృష్ణమూర్తి .ప్రజల నమ్మకం నిలుపుకుంటున్న నల్లెల్ల గ్రామ పంచాయతీ పాలక వర్గం . గురువారం స్వయంగా చెత్త ట్రాక్టర్ నడిపి పారి శుధ్య పనులు చేసిన ఉప సర్పంచ్ నిమ్మలగంటి కృష్ణమూర్తి ప్రజల నమ్మకం నిలుపుకుంటు మండలం లోని అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్న నల్లెల్ల గ్రామం ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్.ఉప సర్పంచ్ తో పాటు అన్ని వార్డులు గెలిచి క్లీన్ స్వీప్ చేసిన సంగతి విదితమే జిల్లా మొత్తం నల్లెల్ల వైపు తిరిగి చూసేల చేసిన ప్రజా తీర్పును ప్రజల నమ్మకం వమ్ము చేయకుడదనే దృఢ సంకల్పంతో గెలిచిన రోజు నుంచి ప్రజలను మిగిలిన పార్టీల



కలుపుకుంటూ గ్రామంలో రోడ్ల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల మౌళిక వసతుల కల్పన, ఫ్యాన్లు బహూకరణ,విద్యార్థుల కోసం మరుగుదొడ్లు ఏర్పాటు, నిరుపయోగంగా చెత్త, పిచ్చి మొక్కలు పెరిగి అసౌకర్యంగా ఉన్న స్మశాన వాటిక చెత్త తోలగింపు, స్వయంగా పాలకవర్గమే నీళ్ళ ట్యాంకు కడిగి పరిశుభ్రంగా ఉంచడం చేస్తూ గ్రామంలో ప్రతి పనిలో ఆదర్శంగా నిలుస్తున్నారు ఇటీవల గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ కి కాలు గాయమై పారిశుధ్య పనులకు ఆటంకం ఏర్పడింది ప్రజల అవసరాలు తీర్చడానికి ఉప సర్పంచ్ నిమ్మలగంటి కృష్ణమూర్తి స్వయంగా ట్రాక్టర్ నడిపి చెత్త సేకరించారు. వారితో కారోబర్ నిమ్మలగంటి కృష్ణ ఉన్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ నిమ్మలగంటి కృష్ణమూర్తి ధన్యవాదములు తెలిపారు.

# సోషల్‌మీడియాలో వచ్చే సందేశాలను చూసి మోసపోవద్దు

**- డ్రగ్స్ రహిత సమజాన్ని నిర్మిద్దాం**
**- యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి : హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి. సత్యనారాయణ**

**ఇబ్రహింపట్నం ,ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి. మాదక ద్రవ్య రహిత సమాజం నిర్మించేందుకు ప్రతి ఒకరూ కృషి చేయాలని హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి. సత్యనారాయణ పిలుపునిచ్చారు. యాచారం మండలం కుర్మిద్ద ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.దేశవ్యాప్తంగా ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగృతి దివస్ నిర్వహించడం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించడం లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ బి.



సత్యనారాయణ మాట్లాడుతూ... సైబర్ మోసాలపై ప్రజలు, విద్యార్థులను అప్రమత్తం చేసి, సురక్షితమైన డిజిటల్ వినియోగంపై చైతన్యం కల్పించడమే లక్ష్యంగా సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ యుగంలో సైబర్ నేరగాళ్లు కొత్తకొత్త పద్ధతుల్లో ప్రజలను మోసగిస్తున్నారని, అత్యాశకు లోనై వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దని సూచించారు. సైబర్ నేరాల నివారణలో ప్రజల అప్రమత్తతే ప్రధాన ఆయుధమని, అవగాహన ద్వారానే సైబర్ మోసాలను సమర్థవంతంగా అరికట్టవచ్చు న్నారు. అనుమానాస్పద కాల్స్‌తో పాటు వచ్చే సందేశాలు వచ్చిన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌తో పాటు సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదులు చేయాలని సూచించారు. విద్యార్థులు సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియా ద్వారా అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే సందేశాలు, లింకులు, స్నేహ అభ్యర్థనలకు స్పందించవద్దని, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం ఎవరితో పంచుకోవద్దని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే, ముఖ్యంగా గోల్డెన్ హవర్ (మొదటి గంట)లోనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. శ్రీ సైదులు ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

# ఫీజుల బకాయి బీజేపీ లాడాయి

**- పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్ర .**
**- విద్యరంగ సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం**
**- బి.జే.వై.ఎం.రాష్ట్ర నాయకులు పున్న దినేష్ నేత**



**దేవరకొండ, ఆగస్టు 06.(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని బిజెపీయువమోర్చ ఆధ్వర్యంలో డిండి మండల కేంద్రంలో గల తెలంగాణ మోడల్ స్కూల్ లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ ఎ టి కృష్ణ లతో కలిసి పోస్టర్ విడుదల మరియు ముఖ్యమంత్రి కి సంతకాల తో కూడిన లెటర్ల సేకరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుంది అని ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ నిధుల విడుదలలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్ల వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా విద్యార్థుల ఉన్నత విద్యకు ఆటంకం కలుగుతోందని అన్నారు. విద్యరంగ సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది అని ఆయన అన్నారు.విద్యార్థుల చదువుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు సుమారుగా 15 వేల కోట్లు తక్షణమే విడుదల చేసి 45లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యను రాజకీయాలకు అతీతంగా పరిగణించి, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం ఆలస్యం చేయకుండా పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బాదమోని సాయి గౌడ్, షింకారు సైదా,తవిటి సందీప్ ,విభూది శేషాద్రి, బుష్పాక సాయి ,చింటూ తదితరులు పాల్గొన్నారు.

# హలో విద్యార్థి చలో హైదరాబాద్ కు తరలి వెళ్లిన ఎస్ఎఫ్ఐ నాయకత్వం

**దేవరకొండ ఆగస్టు 06.(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని హైదరాబాద్,ఇందిరా పార్క్ నిర్వహించిన విద్యార్థుల మహా ధర్నా కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ నాయకత్వం తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందుల కార ణంగా వేలాది మంది విద్యార్థులు చదువును కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫ్లీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులను



ఆదుకోవాలని అన్నారు.అదేవిధంగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని,ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కళాశాలలో చదువుకునేటువంటి విద్యార్థిని,విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించి పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సభవాత్ వినోద్, నేతళ్ళ జైరాం,కే.మహేష్,ఏ.శివ, పరమేష్,పులిజాల శివ, కే.చరణ్,ఏ. రామ్మోహన్, నర్సింహా, చలపతి, అశ్వంత్,తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలి

**- బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**

**దేవరకొండ ఆగస్టు 06.(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు.గురువారం దేవరకొండ పట్టణంలో నిర్వహించిన బిఆర్ఎస్వీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుంది అని ఆయన అన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ నిధుల విడుదలలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్ల



వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా విద్యార్థుల ఉన్నత విద్యకు ఆటంకం కలుగుతోందని అన్నారు.
విద్యార్థుల చదువుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలన్నింటినీ తక్షణమే విడుదల చేసి వారి భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యను రాజకీయాలకు అతీతంగా పరిగణించి, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్వీ నాయకులు బత్తుల ఆంజనేయులు, కొర్ర రాజేష్, అనిల్, వెంకటేష్, శ్రీను, రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

# యువశక్తి యూత్ సభ్యులకు వాలీబాల్ కిట్ పంపిణీ



**రామడుగు, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** రామడుగు మండలం వేదిర గ్రామంలో మైత్రి గ్రూప్ చైర్మన్ డాక్టర్ కొత్త జైపాల్ రెడ్డి వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని యువశక్తి యూత్ సభ్యులకు వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా రెడ్డి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భీరెడ్డి కరుణాకర్ రెడ్డి కిట్‌ను పంపిణీ చేసి, స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ జైపాల్ రెడ్డి గత రెండు దశాబ్దాలుగా ప్రజాసేవలో కొనసాగుతూ పేదలకు అండగా నిలుస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో యువశక్తి యూత్ అధ్యక్షుడు సంపత్, మాజీ వార్డు సభ్యుడు లక్ష్మణ్, శ్రీనివాస్, తిరుపతి శంకర్ తదితరులు పాల్గొన్నారు.ఐ

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు



**కరీంనగర్ రూరల్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** కరీంనగర్ రూరల్ మండలం 4వ డివిజన్ దుర్శేడ్‌లో నేతకానివాడ, గౌడ కైలాసం ఇంటి వద్ద సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణం అలాగే గోపాలపూర్ హనుమాన్ ఆలయం వద్ద సీసీ రోడ్, డ్రైనేజ్ పనుల కోసం నిధులు మంజూరు అయ్యాయి.కార్పొరేటర్ భూపతి రవీందర్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేయగా వెంటనే నిధులు సాంక్షన్ చేయడం జరిగింది.

# పురపాలక సంఘంలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**హుస్నాబాద్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా హుస్నాబాద్ పురపాలక సంఘ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.చైర్పర్సన్ దండి లక్ష్మి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండి లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన విశేష కృషి, సామాజిక న్యాయం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని జయశంకర్ ఆశయాలను ఆచరణలో పెట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సంకల్పించారు.

# పురపాలక సంఘ చైర్పర్సన్ ఆధ్వర్యంలో సఫాయి అప్నా బీమారి బగావో కార్యక్రమం నిర్వహణ



**హుస్నాబాద్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** హుస్నాబాద్ పట్టణంలోని 10వ వార్డులో పురపాలక సంఘ చైర్పర్సన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో సఫాయి అప్నా బీమారి బగావో కార్యక్రమం నిర్వహించారు. చైర్పర్సన్, కౌన్సిలర్లు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. నిల్వ నీటిని తొలగించడం, పాత టైర్లు, కుండలు, రంజాన్లలో నీరు నిల్వ లేకుండా చూడడం, చేతులు పరిశుభ్రంగా కడుక్కోవడం వంటి చర్యలతో డయేరియా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఇంటి పరిసరాల్లో రైన్ వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేసుకోవాలని, చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేందుకు స్వచ్ఛతను పాటించాలని చైర్పర్సన్ దండి లక్ష్మి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్బిఐ బ్యాంక్‌లో గుండెపోటుతో వ్యక్తి మృతి

**గన్నేరువరం, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గుండ్లపల్లి స్టేజి ఎస్బిఐ బ్యాంక్‌లో విషాదం చోటుచేసుకుంది. జంగపెల్లి గ్రామానికి చెందిన అనుమండ్ల బాలయ్య (56) మహిళా సంఘం డబ్బులు జమ చేయడానికి వచ్చి ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. బ్యాంకు సిబ్బంది, స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించే



ప్రయత్నం చేసినా గుండెపోటుతో మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. కళ్ల ముందే ఒక వ్యక్తి మరణించడంతో బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

# సర్కిల్ పనులు నిలిచిపోవడంపై ప్రజల ఆవేదన




**హుస్నాబాద్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో అంబేద్కర్ చౌరస్తా, మల్లె చెట్టు చౌరస్తాల్లో సర్కిల్ పనులు మూడు సంవత్సరాలుగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సర్కిల్ లేకపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని, నిధులు ఉన్నప్పటికీ సుందరీకరణ జరగకపోవడం మున్సిపల్ అధికారులు, ఇంజనీర్లు సమాధానం చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.భారతీయ కిసాన్ సంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి, హుస్నాబాద్ డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి సర్కిల్‌తో పాటు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కోరారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**హుస్నాబాద్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామ అంగన్‌వాడీ రెండో కేంద్రంలో జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అలువల శంకర్ మాట్లాడుతూ శిశువు పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని, తొలి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారం అందించడంతో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. అంగన్‌వాడీ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తల్లిపాల వల్ల తల్లి, బిడ్డకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారం ప్రారంభించాలని, గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం



**హుస్నాబాద్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, గద్దర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరువాత కోహెడ మార్కెట్ కమిటీలో రూ. 1.61 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఓపెన్ షెడ్, ప్లాట్‌ఫారం, మీటింగ్ హాల్ పనులకు శంకుస్థాపన చేశారు. రైతులకు మెరుగైన మార్కెట్ సౌకర్యాలు కల్పించేందుకు ఈ పనులు దోహదపడతాయని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జయరాజ్, వైస్ చైర్మన్ భీంరెడ్డి తిరుపతి రెడ్డి, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి అప్పగించిన ఎస్ఐ




**శంకరపట్నం, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన గాజుల సాంసన్ పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం, ఈసీఐఆర్ పోర్టల్ సాయంతో మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి స్వాధీనం చేసుకుని బాధితుడికి అప్పగిం చారు. ఈ సందర్భంగా ఎస్ఐ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, సెల్‌ఫోన్ పోయిన వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, ఈసీఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లు గుర్తించి తిరిగి అందించే అవకాశం ఉంటుందని తెలిపారు.

## పెన్షన్ నిబంధనలు సవరించాలని బీజేపీ డిమాండ్



**శంకరపట్నం, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కొత్త పెన్షన్ అర్హత నిబంధనలు పేదలకు, వృద్ధులకు, వితంతు మహిళలకు అన్యాయం చేస్తున్నాయని బీజేపీ శంకరపట్నం మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ విమర్శించారు. వృద్ధాప్య పెన్షన్ వయోపరిమితిని 70 నుండి 57 సంవత్సరాలకు తగ్గించాలని, వితంతు మహిళలకు వయోపరిమితి లేకుండా పెన్షన్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం నిబంధనలను సవరించాలని కోరారు. డిమాండ్లను పట్టించుకోకపోతే మండల వ్యాప్తంగా శాంతియుత నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

## ఘనంగా గద్దర్ వర్ధంతి వేడుకలు



**సుల్తానాబాద్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** సుల్తానాబాద్ పట్టణంలోని 10వ వార్డు గాంధీనగర్‌లో మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, అన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు, విప్లవ కవి గద్దర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ ఆయన ప్రజల సమస్యలను తన గళంతో ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప ప్రజాకవి అని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటం, సమాన సమాజ నిర్మాణానికి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. గద్దర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సామాజిక చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్‌లో ఘనంగా బోనాల వేడుకలు



**సుల్తానాబాద్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను సుల్తానాబాద్ ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు బోనాలు సమర్పించగా, పోతరాజు, అమ్మవారి వేషధారణలతో ఆకట్టుకున్నారు. డప్పు వాయిద్యాలు, జానపద నృత్యాలతో పాఠశాల ఆవరణ పండుగ శోభను సంతరించుకుంది. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బోనాలు తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవానికి భక్తిశ్రద్ధలతో సమర్పించే విశిష్ట ఆధ్యాత్మిక వేడుక అని, రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన ఈ ఉత్సవం విద్యార్థుల్లో సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. పోతరాజు, అమ్మవారి వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహణ



**తిమ్మాపూర్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ శోభారాణి అధ్యక్షతన బాలల పరిరక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాలల సంక్షేమం, భద్రతకు సంబంధించిన అంశాలపై చర్చించారు. 0 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు మెరుగైన రక్షణ, సంరక్షణ సేవలు అందించడమే కమిటీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలో బాల్యవివాహాలు జరగకుండా కట్టడి చేయడం, బాల కార్మికులు, భిక్షాటన చేయించే పిల్లలు లేకుండా చూడడం, బడి బయట ఉన్న పిల్లలను మళ్లీ విద్యలో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయిం చారు. సమావేశంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ, మిషన్ వాత్సల్య అధికారి సాదినేని రవే ుష్, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ ప్రణీత, పల్లె దవాఖాన డాక్టర్ జవేరియా, ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జైల్ భరో కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంసిపిఐయు పిలుపు



**కరీంనగర్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** అమెరికా వాణిజ్య ఒప్పందాలు భారత వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తాయని ఎంసిపిఐయు పొలిటి బ్యూరో సభ్యుడు వల్లేపు ఉపేందర్ రెడ్డి విమర్శించారు. కరీంనగర్ పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో జరిగిన పార్టీ జిల్లా నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికా ఉత్పత్తులపై సుంకాలు తగ్గించడం వల్ల భారత రైతులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రజొన్న, సోయాబీన్ నూనె వంటి పంటలకు గిట్టుబాటు ధరలు దెబ్బతి ంటాయని, కేంద్ర ప్రభుత్వం అమెరికాకు దాసోహం అవుతోందని మండిప డ్డారు. దేశానికి నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న జైల్ భరో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయా లని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాదం తిరుపతి, జిల్లా నాయకులు సంద గణేష్ కుమార్, మని తేజ, హేమంత్, మధు, అరుణ్, రాజకుమార్, సరోజ, సృజన, వేణు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల వినూత్న నిరసన



**కరీంనగర్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని కోల్, యాష్ హ్యాండ్లింగ్ విభాగాలను ప్రైవేటుపరం చేయడానికి ప్రభుత్వం టెండర్లు పిలవడాన్ని నిరసిస్తూ విద్యుత్ ఉద్యోగులు వినూత్న నిరసన చేపట్టారు. కరీంనగర్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం ఆవరణలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి మోకాళ్లపై నిల్చుని గంటసేపు నిరసన తెలిపారు. గత 40 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నప్పటికీ మేనేజ్మెంట్ టెండర్లను రద్దు చేయకపోవడాన్ని వారు తీవ్రంగా విమర్శించారు. ఆగస్టు 12న విద్యుత్ సౌధ ముందు మహాధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించిన నాయకులు, డిమాండ్లు నెరవేర్చే వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ప్రైవేటైజేషన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. టీజీ ట్రాన్స్కో కార్యాలయం ఆవరణలో కూడా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

## రైతు సహకార సొసైటీలను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం




**కరీంనగర్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రైతు సహకార సొసైటీలకు ఎన్నికలు నిర్వహించకుండా కాంగ్రెస్ నాయకులను నామినేట్ చేస్తూ ప్రభుత్వం సహకార వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి విమర్శించారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ 1964 యాక్ట్ ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఎన్నికలు జరపాలని నిబంధన ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలను పక్కనబెట్టి పాలక మండళ్లను నామినేట్ చేస్తోందని ఆరోపించారు. జిల్లాలోని 31 సహకార సొసైటీలకు గడువు ముగిసినా ఎన్నికలు జరపకుండా పాత కమిటీలను పొడిగించడం, ఇటీవల కొన్ని సొసైటీలకు నామినేట్ పద్ధతిలో పాలక మండళ్లను నియమించడం సిగ్గుచేటు అని అన్నారు. రైతు వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ ఎన్నికల ముందు ఇచ్చిన రైతు డిక్లరేషన్‌ను అమలు చేయకపోవడం, రవి సీజన్ బోనస్ ఇప్పటికీ రైతుల ఖాతాల్లో జమ చేయకపోవడం, కిసాన్ యాప్ ద్వారా యూరియా అందుబాటులో లేకుండా చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శ నమని పేర్కొన్నారు. సహకార వ్యవస్థను బలోపేతం చేసి, సొసైటీల్లో ప్రత్యక్ష ఎన్నికలు వెంటనే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం



**హుజురాబాద్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుజురాబాద్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు గురువారం సన్మానం కార్యక్రమం జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, కమిషనర్ కిషన్ కార్మికులను సన్మానించి సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా కార్మికుల సేవలను ప్రశంసిస్తూ వారి సంక్షేమం కోసం మున్సిపల్ పరిపాలన కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా సాయిని మల్లేశం నియామకం



**కరీంనగర్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన అడ్వకేట్ సాయిని మల్లేశంను ఎంపీ కార్యాలయంలో రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో, సాయిని మల్లేశం సారథ్యంలో రాబోయే ఎన్నికల్లో పార్టీ ఘనవిజయం సాధించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ప్రతి కార్యక్రమంలో తన వంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కేఏపీపీ చంద్ర, తోట అనిల్, సోమిడి వేణు, సోషల్ మీడియా ఇన్చార్జి కటకం లోకేష్ కుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలో యూనిఫాంలు అందించకపోవడంపై బీజేపీ ఆగ్రహం



**హుస్నాబాద్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** అక్కన్నపేట మండలం పంతుల తండా గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలను బీజేపీ నాయకులు సందర్శించారు. విద్యార్థులకు ఇప్పటివరకు యూనిఫాంలు పంపిణీ చేయకపోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ పరిధిలోనే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యా వ్యవస్థ దుస్థితి ఏంటో అర్థమవుతోందని విమర్శించారు. పాఠశాలలు ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా యూనిఫాంలు అందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మండల, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ పాఠశాలలో విజయవంతంగా గ్రీన్ కార్నివల్ కార్యక్రమం



**కరీంనగర్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** వావిలాలపల్లి అల్ఫోర్స్ టైనీటాట్స్ పాఠశాలలో గురువారం గ్రీన్ కార్నివల్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చెట్ల సంరక్షణ, కొత్త మొక్కలు నాటడం ప్రతి పౌరుడి బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణ ద్వారానే భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించగలమని తెలిపారు. చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యత పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు గ్రీన్ ఎగ్జిబిషన్, వ్యర్థ పదార్థాలతో ఉపయోగకర వస్తువుల తయారీ, మొక్కల ప్రదర్శన, హరిత పోస్టర్లు, పర్యావరణ ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఆకుపచ్చ దుస్తుల్లో పాల్గొన్న చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నగరాన్ని ఆధునికంగా తీర్చిదిద్దే లక్ష్యం మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** కరీంనగర్ నగరాన్ని ఆధునికంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మేయర్ కొలగాని శ్రీనివాస్ హైదరాబాద్‌లో రాష్ట్ర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. సీడీఎంఏ ప్రధాన కార్యదర్శి డా. టి.కె. శ్రీదేవి, డీటీసీపీ, ఈఎన్‌సీ అధికారులతో నగర అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు. రోడ్ల పునరుద్ధరణ, తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి, విలీన గ్రామాల అభివృద్ధి, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పైప్‌లైన్లు, వీధి దీపాలు, పారిశుధ్య వసతులు, వరద నివారణ చర్యలు, స్మార్ట్ సిటీ పనులు, ట్రాఫిక్ నిర్వహణ, పట్టణ సుందరీకరణ వంటి అంశాలను ప్రస్తావించారు. టౌన్ ప్లానింగ్ విభాగం బలోపేతం, ఖాళీ పోస్టుల భర్తీ, అక్రమ నిర్మాణాల నియంత్రణ, సమగ్ర మాస్టర్ ప్లాన్ అమలు అవసరాన్ని వివరించారు. ఇంజనీరింగ్ విభాగంలో సిబ్బంది నియామకం, విలీన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. అధికారులు ప్రతిపాదనలను సానుకూలంగా స్వీకరించి, ప్రాధాన్యతా పనులను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశాలు నగర భవిష్యత్ అభివృద్ధికి కీలక మలుపుగా నిలుస్తాయని మేయర్ శ్రీనివాస్ తెలిపారు.

## వడ్డెర సంఘం నూతన కమిటీ ఎన్నిక



**పెద్దపల్లి, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ప్రెస్):** పెద్దపల్లి జిల్లా వడ్డెర సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వేముల నరేష్ అధ్యక్షుడిగా, వల్లెపు సుదర్శన్ ఉపాధ్యక్షుడిగా, బండారి శంకర్ యువజన అధ్యక్షుడిగా, కొమరాజుల సతీష్ యువజన ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. సంఘ పెద్దలుగా బత్తుల తిమోతి, వేముల కొండయ్య, గుంజ రాజు, వల్లెపు సంపత్ నియమితులయ్యారు. సలహాదారులుగా రామకృష్ణ, బాలకృష్ణ, భూపతి, దుర్గయ్య, శ్రీకాంత్, రవి, వేముల శ్రీను, గాంధీ, వేముల సంపత్, శ్రీనివాస్‌లను ఎంపిక చేశారు. సమావేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వల్ల వడ్డెర కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వడ్డెరల పని రేట్లను పెంచాలని కమిటీ నిర్ణయించింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని, స్థానిక ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. వడ్డెర కుటుంబాల జీవనోపాధి పరిరక్షణకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలందరూ సహకరించాలని నూతన కమిటీ విజ్ఞప్తి చేసింది.

RNI - TELTEL/2023/87644

# బీజేపీ జిల్లా అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్



**కరీంనగర్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన సాయిని మల్లేశంను పార్టీ ఆఫీసులో పదవ డివిజన్ కార్పొరేటర్ కొమురయ్య కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సాయిని మల్లేశం భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పంద్రాగస్టు వేడుకలకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, అదనపు డీసీపీ వెంకటరమణతో కలిసి ఏర్పాట్లపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రోటోకాల్ సమస్యలు తలెత్తకుండా నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేదిక వద్ద సీటింగ్, తాగునీరు, టెంట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వర్షం కురిసినా కార్యక్రమం సజావుగా సాగేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరా, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. వ్యవసాయ, వైద్య, పంచాయతీరాజ్, ఆర్టీసీ, గ్రామీణాభివృద్ధి శాఖల పనితీరును తెలియజేసే స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను ప్రదర్శించాలని ఆదేశించారు. పోలీస్ శాఖ డ్రగ్స్ నియంత్రణ చర్యలతో శకటాలు ఏర్పాటు చేయాలని, వైద్యశాఖ ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్, ఫైరింజన్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ఉత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించాలని, అతిథులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థులు, మీడియాకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చైతన్య ఫార్మసీ కళాశాలలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**తిమ్మాపూర్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తిమ్మాపూర్ ఎల్ఎండి కాలనీలోని శ్రీ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఆధ్వర్యంలో, చల్మెడ ఆనందరావు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సహకారంతో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు మాట్లాడుతూ పసిపాపల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలు అమృతం లాంటివని, సహజసిద్ధమైన పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచి అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, వైద్య నిపుణులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా గోరింటాకు సంబరాలు



**కరీంనగర్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఆషాఢ మాస గోరింటాకు సంబరాలు గురువారం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి మాట్లాడుతూ ఆషాఢ మాసానికి తెలుగు సంస్కృతిలో ప్రత్యేక స్థానం ఉందని, గోరింటాకు మహిళల ఆనందానికి, శుభానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. మహిళా సాధికారత విభాగం సమన్వయకర్త డా. బి. రజనీ దేవి గోరింటాకు ఔషధ గుణాలను వివరించి, మహిళల్లో ఐక్యత, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. అధ్యాపకులు, అధ్యాపకేతర మహిళా సిబ్బంది సంప్రదాయ వస్త్రధారణలో ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణం సంప్రదాయ అలంకరణలతో కళకళలాడింది.

# హర్ ఘర్ తిరంగా యాత్ర విజయవంతం చేయాలని బీజేపీ పిలుపు



**మానకొండూరు, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మానకొండూరు మండల కేంద్రంలోని పద్మావతి కళ్యాణ మండపంలో గురువారం బీజేపీ మండల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు ఈ నెల 13న నిర్వహించనున్న హర్ ఘర్ తిరంగా యాత్రను ఘనంగా విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలని, గ్రామ గ్రామాన ఇంటింటికీ కార్యక్రమాన్ని తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి, మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, బొంగోని శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు అప్పని తిరుపతి, మియాపురం లక్ష్మణచారి, సోన్నకుల శ్రీనివాస్, సిరిసిల్ల చంద్రయ్య, బాషబోయిన ప్రదీప్ యాదవ్, ఉషాకోయిల రమేష్, పోచంపల్లి శ్రీనివాస్, ఎదులాపురం అశ్విన్ తేజ, అరెల్లి శ్రీహరి, రావుల తిరుపతి, రాజగోపాల్ రెడ్డి, అవుదారి విజయ, బుద్దుల తిరుపతి, మర్రి ఆంజనేయులు, జిల్లెల్ల రాజమౌళి, దొంగల శ్రీధర్, పూసల సాయి, అరెపెల్లి సునంద్, దాడి ప్రవీణ్, బాకారపు రాకేష్, తాళ్లపెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఒడి బియ్యం శ్రీ వాసవి మాత పారాయణం



**మర్రిగూడ, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మర్రిగూడ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో గురువారం ఆధ్యాత్మిక వాతావరణంలో ఒడి బియ్యం సమర్పణ, పారాయణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు లెంకలపల్లి మంజుల గుప్త ఆధ్వర్యంలో 40 మంది ఆర్యవైశ్య మహిళలు ముందుగా చింతపల్లిలో శిరిడి సాయినాథుని దర్శించుకుని, అనంతరం మర్రిగూడలోని అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేసి, ఒడి బియ్యం సమర్పించి, శ్రీ వాసవి పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా మంజుల గుప్త మాట్లాడుతూ, “ఇప్పటివరకు 129 పారాయణాలు పూర్తి చేశాం. మర్రిగూడలో 130వ పారాయణం విజయవంతంగా జరిగింది” అని తెలిపారు. అనంతరం అర్థం శ్రీనివాస్--అర్థం రవళి దంపతుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలో అర్థం ధనలక్ష్మి, వనమా భానుమతి, అర్థం సరిత, మంచుకొండ శిరీష, దుగ్గి ఝాన్సీ, మంచుకొండ కనకదుర్గ, ఊరే గీత, మిరియాల పావని, చందా మాధవి, అర్థం లక్ష్మి, మంచుకొండ కావ్య, మంచుకొండ కృష్ణవేణి తదితర ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

# సరస్వతి శిశు మందిర్‌లో ఫర్నిచర్, క్రీడా సామగ్రి పంపిణీ



**మిర్యాలగూడ, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మిర్యాలగూడ పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో గురువారం రోటరీ క్లబ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో నిర్వహించిన క్లాస్ రూమ్ ఫర్నిచర్ మరియు క్రీడా సామగ్రి పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు, క్రీడా అవకాశాలు కల్పించడం వారి సమగ్ర అభివృద్ధికి ఎంతో అవసరం. పాఠశాలల్లో విద్యా వాతావరణాన్ని బలోపేతం చేయడంలో ఫర్నిచర్, క్రీడా సామగ్రి కీలక పాత్ర పోషిస్తాయి” అని అన్నారు. రోటరీ క్లబ్ మిర్యాలగూడ సామాజిక సేవా కార్యక్రమాల్లో నిరంతరం ముందుండి సేవలందించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వాములై ముందుకు రావడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డీసీసీ జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలు, కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నవీన్, పట్టణ అధ్యక్షుడు మోయిజ్, కోడిరెక్క ఇంద్ర కుమార్, కాంగ్రెస్ నాయకుడు ఇమ్రాన్, రోటరీ క్లబ్ ప్రతినిధులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# యం.కే ఆర్.డిగ్రీ కళాశాలలో జయశంకర్ సార్ జయంతి వేడుకలు




**దేవరకొండ ఆగస్టు 06. (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** దేవరకొండ పట్టణంలోని మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్), దేవరకొండలో ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామావత్ రవి మాట్లాడుతూ దేశానికి, రాష్ట్రానికి మంచి పౌరులుగా ఎదగాలంటే గొప్ప విలువలను అలవర్చుకోవాలి. విద్యార్థులు జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని జ్ఞానాన్ని సంపాదిస్తూ, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ డ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ×× ఆఫీసర్ సి. లింగమయ్య , ఎన్ ఎస్ ఎస్ యూనిట్ × ఆఫీసర్ డాక్టర్ వి.మకట్లాల్, వి.వెంకటేష్ పి. కొండల్ తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అచ్చంపేట ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన ఎస్సీ సెల్ అధ్యక్షుడు



**అచ్చంపేట, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అచ్చంపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన చింతల రాజగోపాల్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ రెండోసారి అధికా రంలోకి రావడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్తను కలుస్తూ, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని రాజగోపాల్ స్పష్టం చేశారు. తన వెన్నంటే నిలిచి ముందుకు నడిపిస్తున్న నాయ కులు జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, మాజీ ఎంపీపీ రామనాథం, రాష్ట్ర నాయకులు కుంద మల్లికార్జున్, పట్టణ అధ్యక్షుడు ఖాదర్, నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# టీఎన్జీవోల ఆధ్వర్యంలో ఘనంగా జేఏసీ చైర్మన్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ కమ్యూనిటీ హాల్లో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఉద్యోగుల స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. గర్ల్స్ కళాశాల సమీపంలోని అనాథ చిన్నారులకు నోట్‌బుక్స్, పెన్నులు, విద్యా సామగ్రి పంపిణీ చేశారు. అలాగే తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జయశంకర్ ఆశయాలను కొనసాగిస్తూ ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం మారం జగదీశ్వర్ నిరంతరం పోరాటం చేస్తున్నారని కొనియాడారు. ఉద్యోగుల ఐక్యత బలోపేతం కావాలని, సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల నాయకులు, జిల్లా ట్రెజరీ అధికారులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా కరీంనగర్‌లో పలు కేంద్రాల్లో ఘనంగా వేడుకలు జరిగాయి. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జయశంకర్ పోరాటం చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాతవాహన విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్, పరీక్షల కంట్రోలర్ డా. సురేష్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి జయశంకర్ రాష్ట్ర సాధనలో పోషించిన పాత్రను స్మరించారు. వివిధ కళాశాలల్లో ఆయన ఆశయాలను వివరించి పుష్పాంజలి ఘటించారు. ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కూడా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామకృష్ణ మాట్లాడుతూ జయశంకర్ అందించిన సిద్ధాంతపరమైన మార్గదర్శకం, ఉద్యమానికి అందించిన మేధోబలం చిరస్మరణీయమని అన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ వేడుకల్లో అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని జయశంకర్ ఆశయాలను స్మరించారు.

# విస్తృత స్థాయిలో ముమ్మర నాకాబందీ తనిఖీలు నిర్వహణ



**కరీంనగర్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** టౌన్, రూరల్ డివిజన్లలో బుధవారం పోలీసులు విస్తృత స్థాయిలో నాకాబందీ తనిఖీలు నిర్వహించారు. ప్రధాన కూడళ్లు, బస్ స్టాండ్, రహదారులు, సరిహద్దు పాయింట్ల వద్ద ప్రత్యేక చెక్‌పాయింట్లు ఏర్పాటు చేసి వాహనాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో మొత్తం 256 కేసులు నమోదు చేసి రూ.78,930 జరిమానా విధించారు. 251 ద్విచక్ర వాహనాలు, 5 నాలుగు చక్రాల వాహనాలపై చర్యలు తీసుకున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 18 కేసులు నమోదు చేసి 17 బైక్‌లు, ఒక ఆటోను సీజ్ చేశారు. చొప్పదండి పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యధికంగా 80 కేసులు నమోదు కాగా, గీతాభవన్ జంక్షన్, రామ్‌నగర్ సిగ్నల్, మంచిర్యాల చౌరస్తా, బస్ స్టాండ్ సర్కిల్, ఎన్‌టిఆర్ జంక్షన్, కేబుల్ బ్రిడ్జ్, ఎన్జీఓస్ కాలనీ, ఎస్ఆర్ఆర్ కాలేజ్ జంక్షన్ తదితర ప్రాంతాల్లోనూ విస్తృతంగా తనిఖీలు జరిగాయి. అధికారులు వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సి, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించి క్రమశిక్షణతో వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, పత్రాలు లేకపోయినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# దివ్యాంగుల కోసం ప్రత్యేక జాబ్ మేళా



**పెద్దపల్లి, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో, యూత్ 4 జాబ్స్ ఫౌండేషన్ సహకారంతో ఆగస్టు 12న పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో దివ్యాంగ నిరుద్యోగ యువతీ, యువకుల కోసం ప్రత్యేక ఉద్యోగ ఎంపిక శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు. రిటైల్, ఐటీ/ఐటీఈఎస్, హాస్పి టాలిటీ, బ్యాంకింగ్, తయారీ, ఈ-కామర్స్ రంగాల్లో ఉద్యోగాలు అందుబాటులో ఉంటాయని, అభ్యర్థులు 10వ తరగతి నుండి డిగ్రీ వరకు చదివి ఉండాలని, వయస్సు 18--40 సంవత్సరాల మధ్య ఉండాలని పేర్కొన్నారు. శారీరక వైకల్యం, వినికిడి లోపం, స్వల్ప చూపు లోపం ఉన్న అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఉద్యోగ ప్రదేశం హైదరాబాద్‌లో ఉంటుందని, ఇంటర్వ్యూకి హాజరయ్యే వారు బయోడేటా, సర్టిఫికేట్, ఆధార్, పాన్, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8985336947, 812126244 1,9281 408587,7330637711 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికై వినతి



**పెద్దపల్లి, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కొత్తపల్లి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను గ్రామ సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో థర్డ్ వైర్ ఏర్పాటు, పొట్టి విద్యుత్ స్తంభాల మార్పు, దెబ్బతిన్న స్తంభాల తొలగింపు, తక్కువ వోల్టేజ్ ఏబీ స్విచ్ సమస్యలపై వివరించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అధికారి సమస్యలను సానుకూలంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతూ, పనులు త్వరగా పూర్తి చేసి మెరుగైన విద్యుత్ సేవలు అందించాలని కోరింది.

## పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదల



నందికొట్కూరు, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): జూపాడుబంగ్లా మండలంలోని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి అధికారులు నీటిని విడుదల చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 5, 6 గేట్లకు పూజలు నిర్వహించి సెకనుకు 2000 క్యూసెక్కుల నీటిని దిగువకు పంపించారు. విడుదల చేసిన నీరు తెలుగు గంగా ప్రాజెక్టు, ఎస్సార్‌బీసీ కెనాల్ ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో తాగునీటి, సాగునీటి అవసరాలకు వినియోగించనున్నారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వలు మెరుగ్గా ఉండటంతో అవసరాన్ని బట్టి విడుదలను పెంచే అవకాశం ఉందని ఇంజనీర్లు తెలిపారు.

## తెలుగుదేశం నాయకులకు ఘన సన్మానం



కర్నూలు, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): బిలకలగూడూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ ఎస్సే రఫిక్, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు పోగుల జయంత్ రెడ్డి, కార్యకర్తలు, రైతులు కలిసి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిని కలిశారు.ప్రస్తుత ఎంపీ బైరెడ్డి శబరి ద్వారా రైతుల మిగిలిపోయిన జొన్నలు కొనుగోలు చేసి త్వరగా డబ్బులు అందేలా చేసినందుకు కృతజ్ఞతగా రాజశేఖర్ రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, టిడిపి కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ర్యాకల్ దేవ్‌పల్లిలో వనమహోత్సవం సందర్భంగా పండ్ల మొక్కల పంపిణీ



ఎలిగేడు, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):ర్యాకల్ దేవ్‌పల్లి గ్రామంలో గురువారం వనమహోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ ఆధ్వర్యంలో ప్రజలకు ఆరు రకాల పండ్ల మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, “ప్రతి ఇంటిలో మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత. పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలి. గ్రామపంచాయతీ ఇచ్చిన చెట్లను సంరక్షించిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేస్తాం” అని తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొడిగె శివకృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీ కొత్తి రెడ్డి ప్రేమలత, కమలాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కే. అశోక్, వార్డు సభ్యులు ఎడ్ల సతీష్, గుడికందుల నవీన్, మడ్లపల్లి అనిత, ఫీల్డ్ అసిస్టెంట్ సాగర్, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



ఎలిగేడు, ఆగస్టు 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):మండలం ర్యాకల్ దేవ్‌పల్లి గ్రామంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను గురువారం గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాధనలో ఆయన చేసిన సేవలను స్మరిం చుకుంటూ, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ పిలు పునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివకృష్ణ గౌడ్, పంచాయతీ కార్యదర్శి కే. అశోక్, హెచ్ఎం వేణు, వార్డు సభ్యుడు గుడికందుల నవీన్, ఫీల్డ్ అసిస్టెంట్ సాగర్, అంగనవాడీ టీచర్ ఓదేశ్వరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్‌లో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం



బోడుప్పల్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):మల్కాజ్‌గిరి కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్--10లోని అంబేద్కర్ నగర్ ప్రాంతంలో చాలాకాలంగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూ.50 లక్షల ప్రభుత్వ నిధులు మంజూరయ్యాయి.ఈ అభివృద్ధి పనులను మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కుమార్ యాదవ్ స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, “పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. డ్రైనేజీ లీకేజీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రూ.50 లక్షల నిధులు మంజూరయ్యాయి. పనులు పూర్తయిన తర్వాత పారిశు ద్ధ్య సమస్యలు పూర్తిగా తొలగిపోతాయి” అని తెలిపారు.అభివృద్ధి పనులు ప్రారంభం అయ్యేలా కృషి చేసిన మాజీ కార్పొరేటర్ దానగాళ్ల అనిత యాదగిరికు కాలనీ వాసులు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్, బీ--బ్లాక్ ప్రధాన కార్య దర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ దానగాళ్ల అనిత యాదగిరి, గోపు రాములు, నానాజీ, గోశాల శ్రీనివాస్, కొండ శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు




మర్రిగూడ, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):మర్రిగూడ మండలంలోని మానవ వనరుల కేంద్రంతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ తొలి మలిదశ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాధనలో జయశంకర్ చేసిన సేవలను అధికారులు, సిబ్బంది స్మరించు కున్నారు. ఆయన ఆశయాలు, తెలంగాణ ఉద్యమానికి అందించిన మార్గదర్శకత్వం గురించి ప్రస్తావిస్తూ, యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.వేడుకల్లో పలు ప్రభుత్వ కార్యాలయ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని జయశంకర్ జ్ఞాపకాలను మరువలేనివిగా నిలిపారు.

## తెలంగాణలో జీసీసీల విస్తరణ ఉపాధి అవకాశాల పెరుగుదల

హైదరాబాద్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):గత 20 నెలల్లో తెలంగాణలో కొత్తగా ఏర్పాటైన 150 గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) ద్వారా సుమారు 1.5 లక్షల మందికి ఉపాధి లభించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో జేఎల్ఎల్ (జీూా) సంస్థ ఏర్పాటు చేసిన గ్లోబల్ కెపబిలిటీ సెంటర్‌ను గురువారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, “ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులకు అనువైన ప్రాంతాలను గుర్తించే జేఎల్ఎల్ సంస్థ హైదరాబాద్‌ను తన జీసీసీ కేంద్రంగా ఎంచుకోవడం తెలంగాణ సామర్థ్యానికి నిదర్శనం. సంప్రదాయ ఐటీ కార్యకలాపాలు మార్పులకు లోనవుతున్న తరుణంలో ఇన్నోవేషన్ ఆధారిత జీసీసీలు భవిష్యత్ ఉపాధికి ప్రధాన కేంద్రాలుగా అవతరిస్తున్నాయి. ఏఐ, ఆటోమేషన్ ప్రభావంతో సాంకేతిక రంగంలో మార్పులు వచ్చినా జీసీసీల ప్రాధాన్యం ఏమాత్రం తగ్గదు” అని అన్నారు.తెలంగాణలో జీసీసీల వేగవంతమైన విస్తరణకు అత్యుత్తమ మౌలిక వసతులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, పరిశ్రమలకు అనుకూలమైన ప్రభుత్వ విధానాలు ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో ఔటర్ రింగ్ రోడ్ ఎంత కీలక పాత్ర



పోషించిందో, ఇప్పుడు రీజినల్ రింగ్ రోడ్, ఏఐ సిటీ, భారత్ ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టులు భవిష్యత్ పెట్టుబడులకు బలమైన పునాది వేస్తున్నాయని తెలిపారు.హైదరాబాద్‌కు 16% జాతీయ వాటా 2024--2026 మధ్య దేశవ్యాప్తంగా జీసీసీల కార్యాలయ లీజింగ్‌లో హైదరాబాద్ వాటా 16 శాతంగా నమోదైందని, నగరంలో జరిగిన మొత్తం కార్యాలయ లీజింగ్‌లో జీసీసీల వాటా 42 శాతానికి చేరుకోవడం హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థలో వాటి పెరుగుతున్న ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తోందని మంత్రి వివరించారు. ఆరోగ్య సంరక్షణ, బయోటెక్నాలజీ, సెమీకండక్టర్ రంగాలకు చెందిన జీసీసీల ఏర్పాటులోనూ హైదరాబాద్ తొలి ఎంపికగా నిలుస్తోందని అన్నారు.జేఎల్ఎల్ జీసీసీ -- 1,600 ఉద్యోగాలుజేఎల్ఎల్ ఏర్పాటు చేసిన గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభిస్తే వచ్చే రెండేళ్లలో సుమారు 1,600 మందికి ఉపాధి లభించనుంది. ఫైనాన్స్, మానవ వనరులు, ప్రాజెక్టు నిర్వహణ, లీజ్ అడ్మినిస్ట్రేషన్, అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్, టెక్నాలజీ ఆధారిత సేవలను ప్రపంచవ్యాప్తంగా జేఎల్ఎల్ కార్యకలాపాలకు ఈ కేంద్రం అందించనుంది.కార్యక్రమంలో జేఎల్ఎల్ ఇండియా సీఈఓ రాధా ధిర్, హైదరాబాద్ సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ పట్నాయక్, గ్లోబల్ సర్వీస్ సెంటర్ హెడ్ ధీరజ్ పోప్లీ, ఐటీ శాఖ సలహాదారు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న సర్కార్ జమియత్ ఉలేమా డిమాండ్



నల్లగొండ, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):మైనారిటీలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని జమియత్ ఉలేమా ఎ హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా షా సయ్యద్ ఎహ్సానుద్దీన్ రషాదీ ఖాస్మీ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని దారుల్ ఉలూమ్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, “2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటించిన మైనారిటీ సంక్షేమ హామీలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలి. హామీలను నెరవేర్చకుండా మైనారిటీలపై సవతి తల్లి ప్రేమ చూపించడం తగదు” అని ఎద్దేవా చేశారు.మైనారిటీ ఉప ప్రణాళికను అమలు చేసి, మైనారిటీల కోసం ప్రకటించిన రూ.4,000 కోట్ల బడ్జెట్‌ను పారదర్శకంగా వినియోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇమామ్‌లు, ముఅజ్జిన్‌ల గౌరవ వేతనాలను పెంచి సకాలంలో చెల్లించడంతో పాటు, వక్ఫ్ ఆస్తుల రక్షణకు కఠిన చర్యలు తీసుకుని వక్ఫ్ బోర్డును బలోపేతం చేయాలని కోరారు. ఉర్దూ భాషాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టి, ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని సూచించారు.అలాగే మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్యా సహాయం, కోచింగ్, హాస్టల్ సౌకర్యాలు, రాయితీ రుణాలను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. “ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు పొందలేక ఉద్యోగాలు, ఉన్నత విద్య అవకాశాలు కోల్పోతున్నారు. వెంటనే బకాయిలన్నీ విడుదల చేసి కళాశాలలకు నిధులు చెల్లించాలి” అని ప్రభుత్వాన్ని కోరారు.లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జమియత్ ఉలేమా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మౌలానా మఖ్దూమ్, గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ హఫీజ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలానా అక్బర్ ఖాన్, జిల్లా కార్యదర్శి హాఫిజ్ ఫుర్ఖాన్, ముఫ్తీ రియాజ్, మౌలానా జుబైర్, మౌలానా హుస్సేన్, మౌలానా సామీ, ముఫ్తీ ఉమర్, హాఫిజ్ మతీన్, ముఫ్తీ సోహైల్, హాఫిజ్ హబీబ్, మౌలానా ఫిరాసత్, ఫైసల్, ముఫ్తీ ఘౌస్, హాఫిజ్ షంషుద్దీన్, ముఫ్తీ కలీమ్, మౌలానా అతా ఉర్ రహ్మాన్, మౌలానా ఫారూక్, జానీ, బాబా తదితరులు పాల్గొన్నారు.

## అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర ప్రభుత్వానికి గీత కార్మికుల హెచ్చరిక

నల్లగొండ, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):తెలంగాణ కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం, ఎన్నికల హామీల అమలు, అమరుల త్యాగాల స్ఫూర్తిని చాటే లక్ష్యంతో చేపట్టిన “అమరుల యాదిలో.. గీతన్నల చైతన్య యాత్ర” గురువారం నల్లగొండకు చేరుకుంది. క్లాక్‌టవర్ వద్ద మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, భారీ ర్యాలీగా టీఎన్‌జీవో భవన్‌కు చేరుకుని బహిరంగ సభ జరిగింది.సభలో రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల రమణ, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ పాల్గొని గీత కార్మికుల సమస్యలు, ప్రభుత్వ హామీల అమలు, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై ప్రసంగించారు.రమణ మాట్లాడుతూ, “ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 వేల పెన్షన్‌ను రూ.4 వేలకు, రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచుతామని, ప్రమాద బాధిత కుటుంబాలకు 30 రోజుల్లో సాయం అందిస్తామని హామీ



ఇచ్చింది. కానీ 30 నెలలు గడిచినా ఒక్క హామీ కూడా అమలు కాలేదు. రూ.20 కోట్ల ఎక్స్‌గ్రేషియా బకాయిలు వెంటనే విడుదల చేయాలి. 50 ఏళ్లు నిండిన ప్రతి గీత కార్మికుడికి పెన్షన్ మంజూరు చేయాలి. నందనం నీరా ప్రాజెక్టును ప్రారంభించి ఉపాధి కల్పించాలి. లేనిపక్షంలో లక్షలాది కార్మికులతో అసెంబ్లీని ముట్టడిస్తాం” అని హెచ్చరించారు.అలాగే, “ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు కోసం గత ప్రభుత్వం జీవో జారీ చేసింది. ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయకపోతే, ఆగస్టు 18లోపు సంఘమే విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తుంది” అని స్పష్టం చేశారు.ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, “ఈ యాత్ర ఎన్నికల కోసం కాదు. గీత కార్మికుల హక్కులు, అమరుల త్యాగాల స్ఫూర్తిని కొత్త తరానికి చాటేందుకే. కల్లుగీత వృత్తి అత్యంత ప్రమాదకరమైనదైనా, ఇప్పటికీ ఆధునికీకరణ జరగలేదు. ప్రభుత్వాలు కోట్ల ఆదాయం పొందినా కార్మికుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేశాయి” అని విమర్శించారు.మాజీ చైర్మన్ రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ, “హక్కులు ఎవరూ దానం చేయరు. పోరాటం ద్వారానే సాధించుకోవాలి. ఆగస్టు 18లోపు ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్ష కార్యాచరణ చేపడతాం” అని హెచ్చరించారు.ఈ సభలో పలు సంఘాల నాయకులు సంఘీభావం వ్యక్తం చేశారు. గీతన్నల చైతన్య యాత్ర బృందం సభ్యులు, జిల్లా గౌరవాధ్యక్షులు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే ఆరోగ్యవంతమైన భావితరాలు

### - సీడీపీఓ శాంతిరేఖ

ఆమనగల్లు, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం ఆమనగల్లు మున్సిపాలిటీ 8వ వార్డు బీసీ కాలనీలో ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఐసీడీఎస్ సీడీపీఓ శాంతిరేఖ, వార్డు కౌన్సిలర్ ఎనుమల్ల రమేష్ మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన పోషకాహారమని, పుట్టిన తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ద్వారా శిశువుకు సంపూర్ణ పోషకాలు అందడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. తల్లిపాలు



ఇవ్వడం వల్ల శిశువుతో పాటు తల్లి ఆరోగ్యానికీ అనేక ప్రయోజనాలు ఉంటాయని వివరించారు. గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అందిస్తున్న బాలామృతం వంటి పోషకాహారాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబం తల్లిపాల ప్రాధాన్యాన్ని గుర్తించి శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, శిశు సంరక్షణ, సమతుల్య పోషకాహారంపై అవగాహన కల్పించి, సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ అనిత, చంద్రశేఖర్, మరియమ్మ, ఎంపీహెచ్‌హెచ్ఎస్ అలివేలు, టీచర్ నాజిమా బేగం, ఆశా కార్యకర్తలు చంద్రకళ, యాదమ్మతో పాటు గర్భిణీలు, బాలింతలు శైలజ, కవిత, కీర్తన, వనిత, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్ లయన్స్ క్లబ్‌కు అవార్డుల పంట.. 18 ప్రతిష్ఠాత్మక పురస్కారాలు

ఆమనగల్లు, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్--320ఏ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లయన్స్ భవన్‌లో నిర్వహించిన “యశోత్సవ్” జిల్లా అవార్డుల వేడుకలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సేవా కార్యక్రమాలకు విశేష గుర్తింపు లభించింది. క్లబ్ మొత్తం 15 జిల్లా అవార్డులు, 3 ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అవార్డులు దక్కించుకుని జిల్లాలోనే అత్యుత్తమ క్లబ్‌గా నిలిచిందని క్లబ్ పీఆర్ఓ లయన్ పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యుత్తమ క్లబ్‌గా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఎంపిక కాగా, క్లబ్ అధ్యక్షుడు లయన్ కె. గోవర్ధన్ రెడ్డి ఉత్తమ అధ్యక్షుడిగా, లయన్ గంప శ్రీను ఉత్తమ కార్యదర్శిగా, లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి ఉత్తమ కోశాధికారిగా, లయన్ పాషా ఉత్తమ పీఆర్ఓగా అవార్డులు అందుకున్నారు. దశాబ్దాలుగా సమాజ సేవలో విశేష కృషి చేసిన పీడీజీ లయన్ జి. చెన్నకిషన్ రెడ్డికి ప్రతిష్ఠాత్మక లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రదానం చేయడం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లయన్ సందడి నరేందర్ రెడ్డి, లయన్ డా. దామోదర్ రెడ్డికి అచీవ్‌మెంట్ అవార్డులు, లయన్ వీరబొమ్మ భిక్షపతి, లయన్ జూలూరి రమేష్, లయన్ పి. అంజిరెడ్డికి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అవార్డులు లభించాయి. అలాగే




లయన్ ఎస్. జనార్ధన్ రెడ్డి ఉత్తమ రీజియన్ చైర్మన్‌గా, లయన్ జూలూరి లింగయ్య ఉత్తమ జోన్ చైర్మన్‌గా సత్కారం అందుకున్నారు. మీల్స్ ఆన్ వీల్స్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, సైన్స్ ఎగ్జిబిషన్, హెల్త్ క్యాంపులు, డయాబెటిస్ గుర్తింపు, కంటి వైద్య శిబిరాలు, డయాలసిస్ సపోర్ట్ ప్రోగ్రాం, రక్తదాన శిబిరాల నిర్వహణకు ప్రత్యేక అవార్డులు దక్కాయి. 2025--26 సంవత్సరంలో క్లబ్ ఆధ్వర్యంలో 120 డయాలిసిస్, డయాబెటిస్ క్యాంపులు, 44 కంటి వైద్య శిబిరాలు, 3 మెగా హెల్త్ క్యాంపులు, 10 మీల్స్ ఆన్ వీల్స్, 10 అన్నదాన కార్యక్రమాలు, 4 శాశ్వత సేవా ప్రాజెక్టులతో పాటు మొత్తం 474 సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు అధ్యక్షుడు లయన్ కె. గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ అవార్డులు ప్రతి లయన్ సభ్యుడు, లియో, వాలంటీర్, దాత, రక్తదాతతో పాటు సేవా కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ దక్కిన గౌరవమని ఆయన పేర్కొన్నారు. ఈ విజయంతో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ మరింత సేవా స్ఫూర్తితో సమాజ అభ్యున్నతికి కృషి చేస్తుందని పాస్ట్ మల్టిపుల్ చైర్మన్ లయన్ ఎస్. నరేందర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఆర్. సునీల్ కుమార్, డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా. మహేంద్రకుమార్ రెడ్డి, లయన్ సురేష్ జగ్నాని, పీడీజీ లయన్ జి. చెన్నకిషన్ రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు లయన్ కె. గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి లయన్ గంప శ్రీను, కోశాధికారి లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, లయన్ జనార్ధన్ రెడ్డి, జూలూరి లింగయ్య, జూ లూరి రమేష్, వీరబొమ్మ భిక్షపతి, బండెల రామచంద్ర రెడ్డి, కె. రాంరెడ్డి, విష్ణువాస్ రెడ్డి, చంద్రశేఖర్, చెగురి వెంకటేష్, గంప వెంకటేష్, సంపత్ కుమార్, బిచ్చ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

RNI - TELTEL/2023/87644

నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దినపత్రిక



# ఆచార్య జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- చైర్మన్ పత్య నాయక్**



**ఆమనగల్లు, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ ఎన్. పత్యనాయక్, వైస్ చైర్‌పర్సన్ టి. గీతా ఆచారి, కౌన్సిలర్లు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ పత్యనాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆచార్య జయశంకర్ చేసిన మేధోపరమైన పోరాటం, ఉద్యమానికి అందించిన దిశానిర్దేశం చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర అపూర్వమని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధి, పారదర్శక పాలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కోసం ఆయన చేసిన త్యాగాలు, చూపిన మార్గం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆచార్య జయశంకర్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన కలల తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సునీత ప్రశాంత్, అనుష శ్రీశైలం, పాపిశెట్టి రామకృష్ణ, ఎన్. జగన్, ఎం. వెంకటయ్య, రమేష్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని ఆచార్య జయశంకర్ సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ అభివృద్ధి లక్ష్యాలను సాకారం చేసేందుకు ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు.

# లయన్స్ సేవలో చెరగని ముద్ర.. చెన్న కిషన్ రెడ్డికి జీవిత సాఫల్య పురస్కారం

**- సేవా రంగంలో విశిష్ట కృషికి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో ఘన సత్కారం**




**ఆమనగల్లు, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320-ఏ మాజీ జిల్లా గవర్నర్ లయన్ జి. చెన్న కిషన్ రెడ్డికి సేవా రంగంలో విశిష్ట కృషికి గుర్తింపుగా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు (జీవిత సాఫల్య పురస్కారం) ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ డా. జి. మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 2007--08లో జిల్లా గవర్నర్‌గా పనిచేసిన చెన్న కిషన్ రెడ్డి నాయకత్వంలో సభ్యత్వ విస్తరణ, ఎల్‌సీఐఎఫ్ నిధుల సమీకరణ, సేవా కార్యక్రమాల్లో జిల్లా అత్యున్నత స్థాయికి చేరుకుందని కొనియాడారు. రెండు దశాబ్దాల తర్వాత కూడా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కొత్త సభ్యులను చేర్చుకుంటూ, యువతను నాయకత్వ బాధ్యతల వైపు ప్రోత్సహిస్తూ లయన్స్ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో లయన్స్ ఐ హాస్పిటల్ నిర్మాణం కోసం ఒక ఎకరం విలువైన భూమిని విరాళంగా అందించి, ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేసి నేడు పేదలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. అలాగే 'మీల్స్ ఆన్ వీల్స్' ద్వారా నిరుపేదలకు ఉచిత భోజన పంపిణీ, ప్రతి వేసవిలో వంద రోజుల పాటు రాగి జావ పంపిణీ వంటి సేవా కార్యక్రమాలతో సమాజ సేవలో చెరగని ముద్ర వేశారని ప్రశంసించారు. జిల్లాలోని రూరల్ క్లబ్బులను విజయపథంలో నడిపిస్తూ సేవా కార్యక్రమాలకు కొత్త దిశానిర్దేశం చేస్తున్నందుకే ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం అందజేసినట్లు జిల్లా గవర్నర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ సెక్రటరీ తాళ్ల అంజయ్య, ట్రెజరర్ బి.ఆర్. రామ్ రెడ్డి, ప్రోగ్రామ్ చైర్మన్ హకీమ్ విశ్వప్రసాద్, వైస్ చైర్మన్ యాదయ్య గౌడ్, పీఆర్ఓ ఎం.ఏ. పాషా, ఆమనగల్ లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేతనాల పెంపు కోసం ఏఐ ఉపాధ్యాయుల హెచ్చరిక

**- డిమాండ్లు నెరవేర్చకపోతే ఆగస్టు 17 నుంచి నిరవధిక సమ్మె.. కలెక్టర్, డీటీడీఓకు వినతిపత్రం**



**ఆమనగల్లు, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు (ఏఐ) గౌరవ వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి (డీటీడీఓ) వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఆగస్టు 17 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె, దీక్ష చేపడతామని ప్రకటించారు. ప్రస్తుతం నెలకు రూ. 12 వేల గౌరవ వేతనం మాత్రమే నిర్ణయించి, చేతికి రూ. 10,410 మాత్రమే అందుతోందని ఏఐ ఉపాధ్యాయులు తెలిపారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ప్రయాణ ఖర్చులు, జీవన వ్యయాలకు ఈ వేతనం ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎస్సీ, బీఈడ్, డీఈడ్, టెట్ వంటి ఉన్నత అర్హతలు కలిగి బోధనతో పాటు పలు అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ తగిన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం మెమో నెం. 1869/ఓె.ావతీ:ూ1/2014 ప్రకారం వేతనాల పెంపు ప్రతిపాదన ఆర్థిక శాఖ ఆమోదం కోసం పెండింగ్‌లో ఉందని గుర్తు చేశారు. ఆ ప్రతిపాదనకు వెంటనే ఆమోదం తెలుపుతూ గౌరవ వేతనాలను పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే ఆగస్టు 17 నుంచి నిరవధిక సమ్మె ప్రారంభించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఏఐ ఉపాధ్యాయులు స్పష్టం చేశారు.

# గద్దర్ ఆశయాలు భావితరాలకు మార్గదర్శకం

**- శత జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఘన నివాళి**

**- గద్దర్ విగ్రహ ఏర్పాటుకు రూ.1 లక్ష విరాళం ప్రకటించిన వస్పుల జంగయ్య**



**ఆమనగల్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహాకవి, ప్రజా గాయకుడు, విప్లవ సాంస్కృతిక ఉద్యమకారుడు గద్దర్ శత జయంతి సందర్భంగా ఆమనగల్ పట్టణంలో నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గద్దర్ తన పాటలు, కవిత్వం ద్వారా అణగారిన వర్గాల గొంతుకగా మారి సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. ప్రజల సమస్యలను తన కళారూపాల ద్వారా దేశవ్యాప్తంగా చాటి చెప్పి సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో గద్దర్ విశిష్ట పాత్ర పోషించారని ఎమ్మెల్యే అన్నారు. ఆయన ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని, భావితరాలకు స్ఫూర్తినిచ్చే దిక్సూచిగా ఉంటాయని పేర్కొన్నారు. తెలుగు సాహిత్యం, జానపద కళారంగం, ప్రజా ఉద్యమాల చరిత్రలో గద్దర్ సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని చెప్పారు. గద్దర్ కలలు కన్న సమాన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే గద్దర్‌కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్యనాయక్, కౌన్సిలర్ పాపిశెట్టి రాము, వస్పుల జంగయ్య, గద్దర్ నిర్మాణ కమిటీ చైర్మన్ లక్ష్మణ్ శర్మ, సభ్యులు రజితక్క, నరసింహ, శేఖర్, రవి, వెంకటయ్య, రవీందర్, బిక్షపతి, బొజ్జన్న, సుకుమార్, రాములు యాదవ్, శ్రీను, మల్లేష్, వెంకటేష్, రందాస్, యాదయ్య, సుధారాణి, అరుణ, యాదమ్మ, కానుగుల దశరథం తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్‌లో గద్దర్ విగ్రహ ఏర్పాటు కోసం కాంగ్రెస్ నాయకుడు వస్పుల జంగయ్య రూ. 1 లక్ష విరాళం ప్రకటించారు. గద్దర్ ఆశయాలను భావితరాలకు చిరస్థాయిగా అందించే లక్ష్యంతో విగ్రహ నిర్మాణానికి తన వంతు సహకారంగా ఈ విరాళాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఆయన విరాళ ప్రకటనను సభలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, గద్దర్ అభిమానులు హర్షధ్వానాలతో అభినందించారు.

# భారతరత్నకు ఎన్టీఆర్ పేరు ఖరారు చేయాలి

**- కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన టిడిపి రాష్ట్ర నాయకుడు అండేకార్ యాదిలాల్**

**- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రకటించాలని విజ్ఞప్తి**



**ఆమనగల్లు, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్)కు దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రకటించాలని టిడిపి రాష్ట్ర నాయకుడు, ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆమనగల్లు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని జాతీయ స్థాయిలో నిలబెట్టిన మహానాయకుడని కొనియాడారు. రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, సినీ రంగాల్లో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా పేదల సంక్షేమం కోసం అనేక వినూత్న పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేశారని అన్నారు. సినీ రంగంలో తన అసాధారణ నటనతో కోట్లాది మంది అభిమానాన్ని సంపాదించుకున్న ఎన్టీఆర్, రాజకీయాల్లోనూ ప్రజానాయకుడిగా విశిష్ట ముద్ర వేశారని చెప్పారు. తెలుగు జాతికి ఆయన చేసిన అపూర్వ సేవలను గుర్తించి రానున్న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో టిడిపి జిల్లా నాయకులు అర్థం నరసింహ, కండె సత్యనారాయణ, గాజుల పద్మనాభం, శీలం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్లగొండ,ఆగస్టు 06 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ సిద్ధాంతకర్త,ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఈరోజు నల్లగొండ లోని తన క్యాంపు కార్యాలయం(ఇందిరా భవన్)లో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆయన తెలంగాణకు చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేయర్,డిప్యూటీ మేయర్ మాజీ జెడ్పిటిసి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు,పలువురు కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**నల్లగొండ, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా తన జీవితాన్ని అర్పించిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ఆచార్య జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన మార్గదర్శకత్వం, రాష్ట్ర సాధనలో చేసిన త్యాగాలను కలెక్టర్ స్మరించారు.

# బీజేపీకి తీరని లోటు.. బాచిరెడ్డి మోహన్ రెడ్డికి అశ్రునివాళి

**- అంతిమయాత్రలో పాల్గొని పార్టీ జెండాతో ఘనంగా నివాళులర్పించిన తల్లోజు ఆచారి**



**ఆమనగల్లు, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కడ్తాల్ మండలం మాజీ బీజేపీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు బాచిరెడ్డి మోహన్ రెడ్డి మృతితో కల్వకుర్తి నియోజకవర్గ బీజేపీ శ్రేణుల్లో తీవ్ర విషాదం నెలకొంది. పార్టీ అభివృద్ధికి ఆయన అందించిన విశిష్ట సేవలను నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ప్రజలకు, పార్టీకి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. బాచిరెడ్డి మోహన్ రెడ్డి అంతిమయాత్రలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొని, భారతీయ జనతా పార్టీ జెండాను పార్థివ దేహంపై కప్పి అత్యంత గౌరవప్రదంగా నివాళులర్పించారు. అనంతరం పుష్పగుచ్ఛాలు సమర్పించి చివరి వీడ్కోలు పలికారు. పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆచారి.. బాచిరెడ్డి మోహన్ రెడ్డి పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడని, ఆయన సేవలు బీజేపీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

# జయశంకర్ ఆశయాలే తెలంగాణకు మార్గదర్శకం

**- అవ్వారి శివలింగం**

**- ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు**



**అమనగల్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ సిద్ధాంతకర్త, రాష్ట్ర సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కె. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా గురువారం అమనగల్ పట్టణ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అమనగల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అవ్వారి శివలింగం నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన త్యాగాలు, మేధోపరమైన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్, తెలంగాణ ఉద్యమ కారులు పరమేష్, కోనాపూర్ వెంకటేష్, కాలే మల ఓ్లయ్య, అలీం, నాజర్, నర్సింహతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయశంకర్ సేవలను స్మరించుకున్నారు.

# విద్యార్థి ఉద్యమానికి కొత్త నాయకత్వం..

**- ఏబీవీపీ నగర కార్యదర్శిగా చెన్నంచెట్టి మల్లేష్**

**- ఆమనగల్లు ఏబీవీపీ నూతన నగర కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**




**ఆమనగల్లు, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆమనగల్లు నగర నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఢిల్లీ బాను అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో చెన్నంచెట్టి మల్లేష్‌ను నగర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. నగర సంయుక్త కార్యదర్శులుగా ఏడవల్లి అంజి, అఖిల్ నాయక్, పవన్ నాయక్‌లను ఎంపిక చేయగా, ఉపాధ్యక్షులుగా సుమన్ నాయక్, సురేష్ నాయక్, మోహన్, మణిలకు బాధ్యతలు అప్పగించారు. అలాగే వివిధ విభాగాల బాధ్యులుగా శ్రీరామ్, శ్రీశైలం, యశ్వంత్, శివ, హర్షిత్, శివశంకర్, అర్వింద్, చరణ్, రాకేష్, సాయి, జశ్వంత్, బబ్లు, హర్షవర్ధన్‌లను నియమించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యార్థి హక్కుల పరిరక్షణ, సంస్థ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# హెచ్‌పీవీ టీకా తప్పక వేయించాలి




**ఎలిగేడు, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలంలోని అన్ని గ్రామాల్లో 14 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు హెచ్‌పీవీ టీకా తప్పనిసరిగా వేయించాలని మెడికల్ ఆఫీసర్ నిస్సీ క్రిస్టీనా సూచించారు.ఆమె మాట్లాడుతూ, "గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ రాకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో రూ.2 వేల నుండి రూ.10 వేల వరకు విలువగల హెచ్‌పీవీ టీకాను ఉచితంగా అందిస్తోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆడపిల్లలకు టీకా వేయించి ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించాలి" అని అన్నారు.ఈ టీకా ఈనెల 8వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని, తల్లిదండ్రులు ఆలస్యం చేయకుండా తమ పిల్లలకు టీకా వేయించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# శివపల్లిలో చెస్ట్ ఎక్స్‌రే పరీక్షలు



**ఎలిగేడు, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలంలోని శివపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిక్షయ్ శివర్ కార్యక్రమంలో భాగంగా మెడికల్ ఆఫీసర్ నిస్సీ క్రిస్టీనా ఆధ్వర్యంలో చెస్ట్ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు.గ్రామంలోని 14 ఏళ్లు పైబడిన వారందరూ తప్పనిసరిగా చెస్ట్ ఎక్స్‌రే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో 112 మందికి పరీక్షలు చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ దుగ్యాల వాణి, టీబీ ట్రీట్మెంట్ సూపర్వైజర్ వజ్ర సురేందర్, టెక్నీషియన్ పూదరి రాజు, టీబీ నోడల్ సూపర్వైజర్లు లక్ష్మన్, నాగమణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ భాజా, ఏఎన్ఎంలు,
ఆశా వర్కర్లు, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సుల్తానాపూర్, శివపల్లిలో తల్లిపాల వారోత్సవాలు




**ఎలిగేడు, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలంలోని సుల్తానాపూర్ (3), శివపల్లి (2) అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య, హెల్త్ సూపర్వైజర్లు ఏ. నాగమణి, లక్ష్మణ్ మాట్లాడుతూ, "తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం. శిశువుకు సంపూర్ణ పోషకాహారం, రోగనిరోధక శక్తి తల్లిపాల ద్వారానే లభిస్తుంది" అని తల్లులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో డాక్టర్ వినయ, ఏఎన్ఎంలు జ్యోత్స్న, సులోచన, ఏ. అమృత, అంగన్వాడీ టీచర్లు సుజాత, పొన్నాల స్వప్న, ఆశా వర్కర్లు, తల్లులు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఎలిగేడు మండలంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**ఎలిగేడు, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గురువారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాధనలో ఆయన చేసిన త్యాగాలు, మార్గదర్శకత్వాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు స్మరించారు.కార్యక్రమంలో తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో బాస్కర్ రావు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నిర్మల్ కలెక్టరేట్‌లో రైతు సంక్షేమ కమిషన్ సమావేశం



**నిర్మల్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పర్యటనలో భాగంగా తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి ఆధ్వర్యంలో కమిషన్ సభ్యులు సునీల్ కుమార్, రాములు నాయక్, మరికంటి భవాని రెడ్డి, కేవీఎన్ రెడ్డి, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్ గురువారం నిర్మల్ కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, రెవెన్యూ అధికారులు, రైతులు మరియు సంబంధిత శాఖల ప్రతినిధులు హాజరయ్యారు.రైతులు ఎదుర్కొంటున్న వ్యవసాయ సమస్యలు, మార్కెట్ సమస్యలు, పోడు భూముల సమస్యలు, భూ హక్కులు, రెవెన్యూ సమస్యలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. రైతులు తమ సమస్యలను కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, పంటల సాగు, మార్కెటింగ్, గిట్టుబాటు ధరలు, మార్కెట్ యార్డుల్లో సౌకర్యాలపై కూడా సమీక్ష జరిగింది. పోడు భూములు, భూ హక్కులు, రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కమిషన్ సూచించింది.రైతుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని చైర్మన్ ఎం. కోదండరెడ్డి స్పష్టం చేశారు.

# చేనేత దినోత్సవం సందర్భంగా కార్మికులకు సంక్షేమ పథకాలు ప్రకటించాలి



**నల్లగొండ, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆగస్టు 7న జరగనున్న చేనేత దినోత్సవం సందర్భంగా పెండింగ్‌లో ఉన్న చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కొత్త సంక్షేమ పథకాలను ప్రకటించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దొడ్డి కొమరయ్య భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఆయన, "1905 ఆగస్టు 7న కలకత్తాలో గాంధీజీ విదేశీ వస్త్రాల బహిష్కరణ చేపట్టి చేనేత వస్త్రాలను ధరించాలని పిలుపునిచ్చారు. ఆ స్ఫూర్తితోనే నేడు చేనేత దినోత్సవం జరుపుకుంటున్నాం. కానీ చేనేతను నిజంగా ప్రోత్సహించాలంటే కార్మికుల స్థితిగతులను ప్రభుత్వం పరిశీలించాలి" అని అన్నారు.మురళీధర్ మాట్లాడుతూ, "చేనేత కార్మికుల పొదుపు పథకంలో కార్మికులు జమ చేస్తూనే ఉన్నారు. కానీ ప్రభుత్వం వాటా జమ చేయకపోవడం బాధాకరం. చేనేత భరోసా పథకం సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉంది. వెంటనే నిధులు విడుదల చేయాలి. కొత్తగా ఎన్నికైన చేనేత సహకార సంఘాల వద్ద ఉన్న క్యాష్ క్రెడిట్ రుణాలను మాఫీ చేసి, కొత్త రుణాలు ఇవ్వాలి" అని డిమాండ్ చేశారు.అలాగే, ధాన్యం కొనుగోలు కేంద్రాల తరహాలో చేనేత వస్త్రాల నిల్వలను టెస్కో ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసి కార్మికులను ఆదుకోవాలి అని విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికులకు కొత్త పెన్షన్లు, అంత్యోదయ కార్డులు, ఇండ్లు ఇవ్వాలని, చేనేత వస్త్రాలపై విధించిన జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలి అని ఆయన స్పష్టం చేశారు."చేనేత దినోత్సవానికి సార్థకత రావాలంటే పొదుపు పథకం, క్యాష్ క్రెడిట్, చేనేత భరోసా, పెన్షన్లు, అంత్యోదయ కార్డులు, ఇండ్లు వంటి సంక్షేమ పథకాలను ప్రకటించాలి" అని మురళీధర్ ప్రభుత్వాన్ని కోరారు.

# చెంచు గిరిజనులకు ఆధార్ నమోదు వేగవంతం చేయాలి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**నాగర్‌కర్నూల్, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశంలో కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐటీడీఏ, అటవీ, గిరిజన, రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో చెంచు గిరిజన కుటుంబాల సమస్యలను సమీక్షించారు.అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల, బల్మూర్, అమ్రాబాద్, పదర, అచ్చంపేట మండలాల్లో నివసిస్తున్న చెంచు గిరిజన చిన్నారుల ఆధార్ నమోదు అత్యవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇటీవల ఐటీడీఏ నిర్వహించిన సర్వేలో 760 మంది చిన్నారులకు ఆధార్ కార్డులు లేవని గుర్తించడంతో, యుద్ధ ప్రాతిపదికన నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు.ఆధార్ కార్డు కేవలం గుర్తింపు పత్రం మాత్రమే కాకుండా, విద్య, స్కాలర్‌షిప్‌లు, వైద్య సేవలు, బ్యాంకింగ్, రేషన్, సామాజిక భద్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు కీలకమని కలెక్టర్ వివరించారు.గ్రామాల వారీగా ఆధార్ లేని పిల్లల జాబితా సిద్ధం చేసి, మొబైల్ ఆధార్ కిట్లతో ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని సూచించారు. రెవెన్యూ శాఖ జనన ధ్రువీకరణ, నివాస ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని, ఆరోగ్య శాఖ జనన నమోదుకు సంబంధించిన వివరాలు సమన్వయం చేయాలని, విద్యాశాఖ పాఠశాలల విద్యార్థుల వివరాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఆగస్టు 15 నాటికి నివాస ధ్రువీకరణ పత్రాలు జారీ చేసి, నెలాఖరు నాటికి చెంచులందరికీ ఆధార్ కార్డులు అందేలా చర్యలు చేపట్టాలి అని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, డీటిడిఓ కోటాజి, డీఆర్‌డీఓ చిన్న ఓబులేసు, డీఈవో రమేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**కల్వకుర్తి, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సమాజానికి చేసిన విశిష్ట సేవలు మరువలేనివి. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్క రూ కృషి చేయాలి" అని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో పచ్చదనానికి ప్రతిజ్ఞ



**కల్వకుర్తి, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఎం.జే.పీ. బాలుర పాఠశాల, ఎం.జే.పీ. బాలికల పాఠశాల ప్రాంగణాల్లో భారీ స్థాయిలో మొక్కల నాటే కార్యక్రమం గురువారం విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, అధికారులు, పాఠశాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.1,000 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, "ప్రకృతిని పరిరక్షిస్తూ పచ్చని, ఆరోగ్యకరమైన పర్యావరణ నిర్మాణానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తాం" అని ప్రతిజ్ఞ చేశారు.పచ్చదనాన్ని పెంపొందించడం, పరావరణ పరిరక్షణపై అవగాహన కల్పిం చడం, ప్రతి పౌరుడు ఒక మొక్కను నాటి దానిని సంరక్షించేలా ప్రోత్సహించడం ద్వారా సుస్థిర భవిష్యత్తు నిర్మాణానికి కల్వకుర్తి మున్సిపాలిటీ తన నిబద్ధతను చాటిచెప్పింది.

# పెద్దాపూర్ గ్రామ అభివృద్ధికి అండగా ఉంటానని ఉప్పల వెంకటేష్ హామీ



**కల్వకుర్తి, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు గురువారం హైదరాబాద్‌లోని నివాసంలో మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేష్ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలు, యువత ఉపాధి అవకాశాలు, పేదలకు సేవా కార్యక్రమాల విస్తరణ, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. అనంతరం ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ, "పెద్దాపూర్ గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను. ప్రజలకు అవసరమైన ప్రతి సేవా కార్యక్రమంలో నా వంతు సహకారం అందిస్తాను. గ్రామ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా నిరంతరం సేవ చేస్తాను" అని హామీ ఇచ్చారు.ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటికే వేలాది మందికి ఉచిత కంటి ఆపరేషన్లు, పేద విద్యార్థులకు విద్యా సహాయం, నిరుపేదలకు వైద్య సహాయం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తుచేస్తూ, పెద్దాపూర్ గ్రామంలో కూడా ఈ సేవలను మరింత విస్తరించాలనే సంకల్పాన్ని గ్రామస్తులు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విజేష్ నాయక్ మాట్లాడుతూ, "ఉప్పల వెంకటేష్ సేవలు ఒక వ్యక్తికో, ఒక ప్రాంతానికో పరిమితం కావు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆయన నిరంతరం సేవ చేస్తున్నారు. సేవ చేసే నాయకుడికి ప్రజల మద్దతు ఉంటే గ్రామ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుంది. మన గ్రామ భవిష్యత్తు కోసం అందరం ఐక్యంగా ముందుకు సాగుదాం" అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు విజేష్ నాయక్, పవన్, రాఘవేందర్ తదితర గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుందుభి నది వంతెన పనులు పూర్తి చేయాలని సిపిఐ డిమాండ్



**కల్వకుర్తి, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సిపిఐ ప్రచార యాత్రలో భాగంగా గురువారం రఘుపతిపేట్ గ్రామంలో పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రామగిరి -- రఘుపతిపేట్ మధ్యన ఉన్న దుందుభి నది వంతెన పనులు మూడు సంవత్సరాల క్రితం ప్రారంభమైనప్పటికీ, ఇప్పటికీ పూర్తి కాలేదు. వర్షాకాలంలో వంతెన లేకపోవడం వల్ల ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి పనులను పూర్తి చేయాలి" అని డిమాండ్ చేశారు.అలాగే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శిస్తూ, ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతు--కూలీల సమస్యలు, విద్యా--వైద్య సౌకర్యాలు పేదలకు అందుబాటులో ఉండాలి అని పలు గ్రామాల్లో ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గడ్డం శ్రీనివాస్, యేసు, బాలస్వామి, గోపాల్, తిరుపతి, కృష్ణ, బాలీశ్వర్, బాలయ్య, బాలరాజు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేకు రైతుల సహకారం అవసరం తహసిల్దార్ వెంకటరమణ




**గడివేముల, ఆగస్టు 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గడివేముల మండలంలోని గని గ్రామంలో జరుగుతున్న రీ సర్వేకు ప్రతి రైతు సహకరించాలని అధికారులు కోరారు.గురువారం తాండ గ్రామంలో జరిగిన గ్రామ సభలో తహసిల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ చెనకపల్లె పొలిమేరలో 16వ తేదీ నుండి రీ సర్వే ప్రారంభమవుతుందని, ప్రతి రైతుకు జీటీ నోటీసులు పంపి పొలాల వద్ద హద్దులు చూపించి అధికారులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి హరికృష్ణ, మండల సర్వేయర్ జిలానీ, వీఆర్వో అనిల్ కుమార్ రెడ్డి, విలేజ్ సర్వేయర్ సుహాసిని, విలేజ్ ఎల్డర్ గంగాధర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక



# చకచకా రాకా మూవీ షూటింగ్

## మెటర్నిటీ బ్రేక్‌లో దీపికా పడుకొణె




బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పడుకొణె ప్రస్తుతం మాతృత్వాన్ని ఆస్వాదిస్తూ కుటుంబంతో సమయం గడుపుతున్నారు. అయితే ఆమె మెటర్నిటీ బ్రేక్ కారణంగా అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'రాకా' షూటింగ్‌కు ఆటంకం ఏర్పడుతుందనే ప్రచారం జరుగుతున్న వేళ, చిత్రబృందం అందుకు పూర్తి భిన్నంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం. సినీ వర్గాల సమాచారం ప్రకారం, దీపికా మెటర్నిటీ బ్రేక్‌ను ముందుగానే దృష్టిలో పెట్టుకుని చిత్రబృందం షూటింగ్ షెడ్యూల్‌ను ఎంతో కచ్చితంగా ఎ÷–లాన్ చేసింది. ఆమె అందుబాటులో ఉన్న సమయంలోనే ఎక్కువ భాగం సన్నివేశాలను పూర్తి చేయడంతో ప్రస్తుతం షూటింగ్ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతోంది. దీపికా విరామంలో ఉన్న రోజుల్లో ఇతర ప్రధాన నటీనటులతో చిత్రీకరణ నిర్వహిస్తూ ఒక్క రోజు కూడా వృథా కాకుండా మేకర్స్ జాగ్రత్తలు తీసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం దీపికా పడుకొణెకు సంబంధించిన షూటింగ్ దాదాపు పూర్తయినట్లు సమాచారం. చిన్న సన్నివేశాలు మాత్రమే ఉండగా, వాటిని తర్వాతి దశలో చిత్రీకరించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఆమె వ్యక్తిగత జీవితానికి, సినిమా నిర్మాణానికి మధ్య ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మేకర్స్ పక్కా ప్లానింగ్ చేసినట్లు తెలుస్తోంది. 'రాకా' సినిమాలో దీపికా పడుకొణె పాత్ర కథకు అత్యంత కీలకమని సమాచారం. ఆమె పాత్ర చుట్టూనే కథలో ప్రధాన మలుపులు తిరుగుతాయని టాక్ వినిపిస్తోంది. అందుకే షూటింగ్ ప్రారంభ దశలోనే ఆమె సన్నివేశాలకు ప్రాధాన్యం ఇచ్చి పూర్తి చేసినట్లు తెలుస్తోంది. భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'రాకా' ఒకటిగా నిలిచింది. భారీ తారాగణం, హై టెక్నికల్ స్టాండర్డ్స్, భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. షూటింగ్ అనుకున్న షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతుండటంతో, సినిమా విడుదల కూడా నిర్ణయించిన సమయానికే జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

-------------

# నవంబర్ 6న రామాయణ విడుదల

## అధికారికంగా ప్రకటించిన చిత్ర బృందం




నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'ను ప్రకటించినప్పుడే రెండు భాగాల విడుదల ఎప్పుడనేది చిత్రబృందం వెల్లడించింది. ఈ ఏడాది దీపావళి కానుకగా.. మొదటి భాగాన్ని, వచ్చే ఏడాది దీపావళికి రెండో పార్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ తెలిపారు. తాజాగా మొదటి భాగం అధికారిక విడుదల తేదీని చిత్ర నిర్మాణ సంస్థ ప్రకటించింది. నవంబర్ 6న రామాయణను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలుపుతూ పోస్ట్ పెట్టింది అదే రోజున రణ్‌బీర్ కుమార్తె రాహా పుట్టినరోజు కావడంతో ఈ తేదీ ఆయనకు మరింత ప్రత్యేకం కానుంది. ఇక ఈసినిమాలో మండోదరి పాత్రలో కాజల్ కనిపించనున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ఈ చిత్రం గురించి మాట్లాడారు. ఇది ఎంతో గొప్పగా రూపొందుతోందని.. ప్రపంచదేశాలకు మన సంస్కృతిని తెలియజేయడానికి రామాయణ సరైన కథ అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందే కథలను సృష్టించగల సామర్థ్యం భారతీయ సినిమాకు ఉందని చెప్పారు. రూ.4000కోట్లతో ఈ సినిమా రూపొందుతోంది. ఇందులో రాముడిగా రణ్‌బీర్ నటించగా.. సీతగా సాయిపల్లవి, రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. ఇటీవల ట్రైలర్‌ను విడుదల చేయగా అది విజువల్ వండర్‌గా యూట్యూబ్ ట్రెండిగ్‌లో నిలిచింది.

## 'వారణాసి'కి తప్పని లీకుల బెడద..

# భారీ యాక్షన్ క్లిప్ లీక్!



సూపర్ స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'వారణాసి'. ఈ సినిమాకు సంబంధించిన ఓ భారీ యాక్షన్ సన్నివేశం తాలూకు వీడియో క్లిప్ ఒకటి సోషల్ మీడియాలో లీకైంది. ఆగస్టు 8న మహేశ్ బాబు పుట్టినరోజుకు కొద్దిరోజుల ముందే ఈ వీడియో బయటకు రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వారణాసి ఘాట్స్‌లో చిత్రీకరించిన ఈ సన్నివేశంలో మహేశ్ బాబు రక్తసిక్తమైన రూపంలో కనిపిస్తున్నారు. ఈ వీడియో ఫుటేజ్ చూసి అభిమానులు ఒకవైపు ఉత్సాహంతో ఊగిపోతూనే, మరోవైపు భద్రతా వైఫల్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ వీడియో క్లిప్ అసలైనదేనా? కాదా? అనే విషయంపై చిత్రబృందం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ ప్రాజెక్టుకు లీకుల బెడద ఇదే మొదటిసారి కాదు. గతంలో సినిమా సెట్స్‌కు సంబంధించిన ఫొటోలు, కీలకపాత్రధారి పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్, చివరికి అనౌన్స్‌మెంట్ మెటీరియల్‌కు సంబంధించిన భాగాలు కూడా అధికారిక ప్రకటనకు ముందే ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమయ్యాయి. తాజా లీక్‌తో ఈ సమస్య మరోసారి తెరపైకి వచ్చింది. సెట్‌లో మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అభిమానులు కోరుతున్నారు. రాజమౌళితో మహేశ్ బాబు చేస్తున్న ఈ తొలి చిత్రం ఒక గ్లోబ్-స్పానింగ్ అడ్వెంచర్‌గా ఉండబోతోంది. ఇందులో ప్రియాంకా చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పవిత్ర నగరం కాశీలో ప్రారంభమయ్యే ఈ కథ, టైమ్ ట్రావెల్ నేపథ్యంతో అంటార్కిటికా, ఆఫ్రికా, ప్రాచీన రోమ్ వంటి ప్రాంతాలకు సాగుతుందని రాజమౌళి గతంలోనే వెల్లడించారు. ఇప్పటికే సినిమా షూటింగ్ 80 శాతం పూర్తయినట్లు సమాచారం. ప్రధాన యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ కూడా ముగిసింది. కీలక భాగాలను ఐమ్యాక్స్ కెమెరాలతో చిత్రీకరిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం చిత్రీకరణ, పోస్ట్-ప్రొడక్షన్ పనులను ఏకకాలంలో జరుపుతూ, 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# గత సినిమాలతో గుణపాఠం నేర్చుకున్నా

## ప్రేక్షకులు ఆదరించే కథలకు ప్రాధాన్యం ఇస్తా: వరుణ్ తేజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆయన వరుస ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన గత సినిమాల పరాజయాలపై వరుణ్ తేజ్ ఎంతో నిజాయితీగా స్పందించారు. 'మట్కా', 'ఆపరేషన్ వాలెంటైన్', 'గాండీవధారి అర్జున' వంటి చిత్రాలు ఎందుకు ఆశించిన ఫలితాన్ని అందుకోలేక పోయాయో తనదైన విశ్లేషణ చేశారు. భారీ అంచనాల మధ్య విడుదలైన 'మట్కా' సినిమాపై మొదటి నుంచే ప్రేక్షకుల్లో పెద్దగా ఆసక్తి కనిపించలేదని వరుణ్ తెలిపారు. ట్రైలర్ విడుదలైన తర్వాత వచ్చిన స్పందన చూసి, తన నుంచి ప్రేక్షకులు అలాంటి సీరియస్ కథలను ఆశించడం లేదనే విషయం అర్థమైందన్నారు. సినిమాలోని కంటెంట్ ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే స్థాయిలో లేకపోవడం కూడా పరాజయానికి ప్రధాన కారణమని ఆయన అంగీకరించారు. రొటీన్‌కు భిన్నంగా కొత్త తరహా సినిమాలు చేయాలనే ఉద్దేశంతో 'మట్కా', 'గాండీవధారి అర్జున', 'ఆపరేషన్ వాలెంటైన్' వంటి చిత్రాలు చేశానని వరుణ్ చెప్పారు. అయితే ఆ సినిమాలు కేవలం ఒక వర్గం ప్రేక్షకులకు మాత్రమే నచ్చాయని, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయాయని వెల్లడించారు. ఒక సినిమా చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ కలిసి చూసి ఎంజాయ్ చేయగలిగేలా ఉండాలి. ప్రేక్షకులు థియేటర్‌కు వస్తే ముందుగా వినోదాన్నే ఆశిస్తారు. ఆ బేసిక్ పాయింట్‌ను నేను మిస్ అయ్యాను అని వరుణ్ తేజ్ అన్నారు.

గత వైఫల్యాలు తనకు విలువైన పాఠాలు నేర్పాయని, ఇకపై వినోదానికి పెద్దపీట వేసే కథలను ఎంచుకుంటానని చెప్పారు. తన కొత్త చిత్రం 'కొరియన్ కనకరాజు' పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని వరుణ్ తేజ్ ధీమా వ్యక్తం చేశారు.





# కింగ్ జాకీ క్వీన్.. మూవీపై ఆసక్తికర అంశం

## అనుష్క కోసం 12 ఏళ్ల క్రితం రాసిన కథగా ప్రచారం

ఈ శుక్రవారం విడుదల కానున్న తెలుగు చిత్రాల్లో 'కింగ్ జాకీ క్వీన్ ' ఒకటి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిన ఈ పీరియాడిక్ క్రైమ్ డ్రామాపై సినీ వర్గాల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రానికి మరో ప్రత్యేకత ఏమిటంటే.. ప్రముఖ దర్శకుడు కిరణ్ కుమార్ చివరిసారిగా దర్శకత్వం వహించిన సినిమా ఇదే కావడం. దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తి తరేజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ప్రమోషనల్ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా వెల్లడించిన ఆసక్తికర విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ..

దర్శకుడు కిరణ్ కుమార్ ఈ కథను దాదాపు 12 ఏళ్ల క్రితమే సిద్ధం చేశారని వెల్లడించారు. అప్పట్లో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కించాలని భావించిన కిరణ్ కుమార్, కథానాయిక పాత్ర కోసం స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టిని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్ట్ రూపొందించారట. అయితే వివిధ కారణాలతో ఆ ప్రాజెక్ట్ అప్పట్లో సెట్స్‌పైకి వెళ్లలేదు. దీంతో సినిమా నిలిచిపోయినా, దర్శకుడు మాత్రం కథను వదిలిపెట్టకుండా కాలానికి అనుగుణంగా మార్పులు చేస్తూ మరింత బలోపేతం చేశారని తెలిపారు. మొదట అనుష్క కోసం రాసిన పాత్ర, కాలక్రమేణా మార్పులు చెంది ఇప్పుడు నటి యుక్తి తరేజా పోషిస్తున్న పాత్రగా రూపుదిద్దుకుందని సమాచారం. దీంతో ఎన్నో ఏళ్లుగా దర్శకుడు మనసులో ఉన్న కథ చివరకు 'కింగ్ జాకీ క్వీన్' రూపంలో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమాతో మరో ఆసక్తికర అంశం కూడా ఉంది. ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సోదరుడు శశి ఓదెల ఈ చిత్రంతో హీరోగా సినీ రంగంలోకి అడుగుపెడుతున్నారు. తొలి చిత్రంతోనే పీరియాడిక్ క్రైమ్ డ్రామా వంటి విభిన్న కథను ఎంచుకోవడం ఆసక్తికరంగా మారింది. ఇక హీరో దీక్షిత్ శెట్టి కీలక పాత్రలో నటిస్తుండగా, యుక్తి తరేజా కథానాయికగా కనిపించనున్నారు.

# ది ప్యారడైజ్ టీజర్ రిలీజ్..

## ఊర మాస్ లుక్ లో విశ్వరూపం చూపించిన నాని!



నాచురల్ స్టార్ నాని, మాస్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ 'ది ప్యారడైజ్'. 'దసరా' వంటి కల్ట్ బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ నుంచి తాజాగా అదిరిపోయే టీజర్ విడుదలైంది. ఇందులో నాని 'జడల్' అనే ఊర మాస్ పాత్రలో నెవర్ బిఫోర్ లుక్‌తో విశ్వరూపం చూపించారు. ప్రచార చిత్రం చూస్తుంటే బాక్సాఫీస్ వద్ద పెద్ద జాతరే జరగబోతోందని అర్థమవుతోంది... విడుదలైన టీజర్ మామూలుగా లేదు. 1980ల కాలం నాటి బ్యాక్‌డ్రాప్‌లో, సమాజంలో అణచివేతకు గురైన వర్గం తమ ఉనికి కోసం చేసే పోరాటానికి నాయకుడిగా నాని కనిపిస్తున్నారు. "ఈ దేశం ఎవరిది? ఈ జాగా ఎవరిది?" అంటూ కత్తులు పట్టుకుని నాని అరిచే అరుపులు మాస్ ఆడియన్స్‌కు ఫుల్ మీల్స్ అని చెప్పాలి. ఇక కండలు తిరిగిన దేహంతో, జడల జుట్టుతో నాని ఇంటెన్స్ అవతార్ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. టీజర్‌కి బిగ్గెస్ట్ హైలైట్ మాత్రం ఆ చివర్లో నాని చెప్పిన పవర్ ఫుల్ డైలాగ్. "ఇరుగు దృష్టి, పొరుగు దృష్టి.. నల్లి గుట్లోన్ దృష్టి, బెదురు గుట్లోన్ దృష్టి..చెడు చూపులన్నీ పోవాలి అన్నీ దూరం కావాలిథూ థూ థూ!అంటూ నాని చెప్పిన తీరు థియేటర్స్ లో పూనకాలు పుట్టించేలా వుంది. ఇక ఆ కలెక్షన్ కింగ్ మోహన్ బాబు గారి స్టైల్, డైలాగ్ చెప్తే ఎలాంటి బేస్ ఉంటుందో, సేమ్ అదే వైబ్‌తో నాని థియేటర్లలో దద్దరిల్లేలా చేశారు.